పబ్లికు అకౌంటుకమిటీ నివేదిక

:o:

అసెంబ్లీలో తీవ్రమగుచర్చ

శ్రీ ప్రకాశ్ గారి సవరణతీర్మానము

(అసోసియేటెడ్)

క్రొత్తఢిల్లీ, మార్చి 31:—

అసెంబ్లీ నేడు సమావేశ మైనపుడు బార్టీలీ గారి బిల్లుపై చర్చను కొనసాగించెను.

సభవారి అనుమతిని పొంది, సర్ లెస్లీ హాడ్సన్ గారు, తాము ఇండియన్ మర్చంట్ షిప్పింగు చట్టమునకు తెచ్చిన సవరణ ఉపపాదనమును ఉపసంహరించుకొనిరి.

తదనంతరము, శ్రీ ప్రకాశ్ గారు లోకసవరణమును ప్రతిపాదించిరి. 1935-వ సం॥పు క్రిమినల్ లా సవరణ చట్టమును రద్దు గావించు భాగమును వదలి వేయవలెనని శ్రీ ప్రకాశ్ గారి సవరణ కోరుచున్నది. తన సవరణను గూర్చి ముచ్చటించు శ్రీ ప్రకాశ్ గారిట్లు విశదపరచిచెప్పిరి:—

చట్టము త్రోసిపుచ్చ బడినయెడల, సభ తీర్మానమును నిర్లక్ష్యము చేసి గవర్నరు గారు దానిని చట్టముగ చేసిన సంగతి మరపునకు రాగలదు. కాబట్టి శాసన గ్రంథమునకు శాశ్వత కళంకమును దెచ్చు ఆ శాసన మటులనే నిలిచి యుండ దగును. తన్మూలమున ప్రజాప్రతినిధుల సభవారు గావించిన తీర్మానమును తిరస్కరించి, బహిర్గతమైన అధికారి ఆ చట్టమును తలమీద మోపిరని ఘంటాపథముగ చాటగలరు.

బార్టీలీగారి ఆశ్చర్యము

ఈ సవరణతీర్మానము ఉపపాదించ బడునని యివ్వబడిన నోటీసును గాంచి తాను నిజముగ నివ్వెరపడిపోయి యుండె నని బార్టీలీగారు ఒప్పుకొనిరి. ఆ నిర్బంధ శాసనమువీద నుండు మక్కువచే శ్రీ ప్రకాశ్ గారు తీర్మానమును ఉపపాదింపదలచిరా యని తాను ఏమి తోచక యోచించుచుండినట్లు అత డొప్పుకొనెను. శ్రీ ప్రకాశుని భావము యిపుడు తెలియ వచ్చినది. ఆ శాసనమువీద ఆతనికి ప్రీతి లేదని తెలిసినది. ప్రపంచములోని కొన్ని ప్రాంతములలో శిక్షించుటకు యోగ్యముగనున్న సాధనమని వారు భావించుచున్నట్లు తోచుచున్నది. ఆచట్టమును తుడవ త్రుంచివేయవలయునియే తమ కోరికయని బార్టీలేగారు నుడివిరి. ఈలాటిశిక్ష మూలమున స్మారకమునందుండజేయ నవసరమనియు, భారతదేశపు చట్టములను దూరదేశము లందుండువారికిగూడ బాగుగ తెలిసియుండునియు బార్టీలేగారు చెప్పిరి.

సవరణ త్రోసివేయబడెను. బిల్లు సభవారి ఆమోదమును బడసెను.

సాక్ష్యమునకు సంబంధించిన న్యాయశాస్త్రము

సాక్ష్యమునకు సంబంధించిన న్యాయశాస్త్రమును, సవరించుటకై సర్ హెన్రీ క్రెయికు గారు ఒక సవరణబిల్లును దెచ్చిరి. ప్రజాభిప్రాయమును కనుగొనుటకు దీనిని పంపవలసినదిగ క్రెయికుగారు సభవారిని కోరిరి. ఈ సవరణము, వర్తకుల పత్రములకు కొన్నింటికి చెందినది.

ఈబిల్లు ఉద్దేశములు

వర్తకులకు తగాదా లేర్పడినపుడు వారి చిట్టాలను పత్రములను సాక్ష్యములకు గొను నాచారము గలదు. కాని వాటి సత్యాసత్యములను పార్టీలు అంగీకరించినపిమ్మటనే కోర్టులువానిని గణనచేయవలసియున్నది. ఇపుడు కోర్టు వ్యవహారములు త్రోసిపుచ్చబడుటకు పలుమారు ఎదుటిపక్షము యొక్క చిట్టా సరియైనదిగాదని ఆక్షేపించబడుచుండుటచేత, వానినిగూర్చి సత్యాసత్యములరయుటకు కమిషనులను నియమించి కాలయాపనము చున్నది. ఈ స్థితులను సవరించి, ఫలాని పత్రములు మాత్రము సాక్ష్యమునకు కోర్టు లంగీకరింపదగునని యిపుడు నిర్ధారణ గావించబడుచున్నది. ఏయేపత్రములు సక్రమములైనవో షెడ్యూలులో చేర్చబడియున్నవి. అవిఎల్ల వర్తకసంఘములతోను స్థానిక ప్రభుత్వములతోను యోచించబడిన తరువాత చేర్చబడినవి. వానిలో కొన్ని తీసివేయుటకుగాని, లేక మరికొన్నిటిని చేర్చుటకుగాని గవర్నమెంటు అధికారమును మినహాయించుకొనియున్నది-అని సర్ హెన్రీక్రెయికు గారు విశదీకరించిరి. ఏదైనచేర్పదగినఅంశములుండిన చేర్చుటకై ప్రజాభిప్రాయమునకు పంపుడని కోరదమైనదని హోం మెంబరు నుడివిరి.

సభవారు అందుల కంగీకరించిరి.

పబ్లిక్ అకౌంట్సు కమిటీ

అంతట సభవారు, 1933-34 వ సం॥పు లెక్కలనుగూర్చి పబ్లిక్ అకౌంట్సు కమిటీవారు నివేదించిన నివేదికను చర్చకు తీసుకొనిరి. ఈ నివేదిక 1935 వ సం॥ సెప్టెంబరు 26 వ తేదిన సర్ జేమ్సు గ్రిగ్గుగారిచే ఉపపాదించబడియుండెను.

ఆ నివేదికలో సివిల్ వర్కుస్, రైల్వేలు, పోస్టులు టెలిగ్రాఫులనుగూర్చి చేయబడిన విమర్శనములను సత్యమూర్తిగారు ఉల్లేఖించిరి. రైల్వేల గ్రాంట్లు తమ ఇష్టమువచ్చినట్లు వ్యయపరచనచ్చునని భావింపబడుచున్నదనియు, ఒకకార్యార్థముగ నివ్వబడిన గ్రాంటును వేరితర కార్యమునకు వినియోగించుట అక్రమమనియు, సత్యమూర్తి గారు చెప్పిరి. ఈలాటి అక్రమకార్యమే జరుగనట్లు తెలుపబడుచున్నదనియు, అది జరిగినఎడల సభవారికెరిగించుటకే ఆకమిటీ యుండెననియు, అటులజరుగలేదనియే ఆర్థికవేత్తలు తెలుపుచున్నవారియొక్క యీ విషయము తొలగింపవచ్చునని యు సత్యమూర్తిగారు చెప్పిరి.

సర్ జేమ్సుగ్రిగ్గుగారు:—అది చక్కనిరక్షణ.

సత్యమూర్తి:—అది ఎటులరక్షణమగుచున్నదో తెలియగోరుచున్నాను॥ ఈ రక్షణవలనే, ఇతరరక్షణ లెల్ల ఉపయోగింపబడక విడిచిపెట్టబడునా. (నవ్వు)

సత్యమూర్తిగా రింకను ప్రసంగించుచు, సప్లిమెంటరీ గ్రాంట్లు అనవసరములని రుజువైనట్లు చెప్పిరి. లండన్ స్టోర్సు డిపార్టుమెంటును ప్రత్యేకముగ నుంచవలసిన అవసరములేదనిరి. ఇండియన్ స్టోర్సు డిపార్టుమెంటే ఆపనినిఅంతకంటె బాగుగ నిర్వహింపగలదనిరి. ఇంకను అధికముగ పోస్టు ఆఫీసులను స్థాపించుటకు వినియోగపరచవలసిన సొమ్మును (25 లక్షలు) డిప్రీసియేషన్ ఫండుక్రింద వెచ్చించబడుట బాధ్యతనిపత్యమూర్తి విమర్శించిరి. బ్రిటిషు సైనికులను తగ్గించుకయే పటాలపు ఖర్చు తగ్గనట్లులేదని ఉపన్యాసకుడనెను. జనరల్ రెవెన్యూలకును, రిజర్వు ఫండుకును రైల్వేలు చెల్లించవలసియున్న అరువదిరెండుకోట్ల ఋణము తుడిచిపెట్టబడుటను గూర్చి ముచ్చటించుచు, భారతదేశ ఋణమును తుడిచిపెట్టుటకు కాంగ్రెసు తీర్మానించినఎడల ఇక అక్రమ మనుటయేటి న్యాయంబనిరి.

బి. దాసుగారివాదన

ఇండియన్ స్టోర్సు డిపార్టుమెంటును ప్రభుత్వము హస్తగతము గావించుకొని, దీనికిని లండన్ బ్రాంచికిని ఏకైక విధానమును ప్రభుత్వము చేపట్టవలెనని బి. దాసుగారు సూచించిరి. ఇట్లు చేయుటచే గవర్నమెంటుకును భారతవర్తకులకును ఆమోదకరముగ నుండగలదనిరి. ఇండియన్ బ్రాంచి మూలమునే పటాలమునకును, రైల్వేలకును సప్లయి చేయించుట ప్రభుత్వ ధర్మమనిరి. రైల్వేలు ఇందుకు సమ్మతించినందుకు సంతోషకరముగ నున్నది. కాని పటాలశాఖమాత్రము పిడివాదమును వదలకుండుట శోచనీయముగ నున్నదని బి. దాసుగారు చెప్పిరి. సభవారితో ఆలోచించికయే మూలధనమును వెచ్చించుట అక్రమమని ఆర్థికశాఖను దాసుగారు విమర్శించిరి. ఏ ఖర్చు చేయవలసియున్నను సభవారి అనుమతిని బడసియే యికమీదనైన చేయవలెనని సూచించిరి. పంజాబులో సప్లైజ్ మైదానమునందు నీటిపారుదల సౌకర్యముల నొనగూర్చుటకై అతిస్వల్పమగు పంస్థానము భూహవల్పురుకు పదునొకండుకోట్లు మెడకంటగట్టుట ఎట్టివ్యాయమో తెలియకున్నదనిరి. వడ్డీక్రింద రావలసియుండిన రెండున్నరకోట్లు కడచిన సం॥ తుడిచివేయబడెను కాని ఇకయేబదియేండ్లు గడచినను ఆసంస్థానము ఋణమును చెల్లింపగలదాయని దాసుగారడిగిరి. జి. ఐ. పి; బి. బి. సి. ఐ. రైల్వేలు విద్యుచ్ఛక్తిచే నడుపబడుటకు చేయబడుచున్న సన్నాహములు భద్రతతోగూడినవి కావని దాసుగారు నుడివిరి. పటాలపు కంట్రాక్టుల విషయమున అనుసరించబడుచున్న విధానమును దాసుగారు తీవ్రముగ ఖండించిరి. ధరలు కూలినను, ప్రీతికరమైన తమ కంట్రాక్టులివ్వబడుచున్నవని దాసుగారు చెప్పిరి.

పబ్లిక్ అకౌంట్సు కమిటీ నివేదికపై త్వరలో చర్చజరుగునట్లు ప్రతిసం॥ను జాగ్రత్తపరించవలసినదిగ ఆర్థికసభ్యుని దాసుగారు కోరిరి.

జియాయుద్దీన్‌గారి సూచన

డా॥ జియాయుద్దీన్‌గారు రైల్వేల అక్రమగణితమును గూర్చి విశదపరచుచు, గవర్నమెంటు సెక్యూరిటీలవల్ల వచ్చిన బోనసు దేవుని వరముగ భావింపబడుచు వెచ్చింపబడుచున్నదనిరి. బొంబాయి, కలకత్తాల మధ్య ఎసుమతి దిసుమతి రవాణాచార్జీల తారతమ్యమును డా॥ గారు చూపించి దిగుమతివ్యాపారమును హెచ్చించుటకే అది ఏర్పాటుచేయబడినట్లున్నదనిరి. కల్యాణి పవర్ హౌస్‌నుండి విద్యుచ్ఛక్తినిగొని బి. బి., సి. ఐ. జి.ఐ.పి. రైల్వేల ఆయవ్యయములు సరిపోవునట్లు చేయవలెననిసూచించిరి. ఒకసం॥లో మగులు ఆదాయమును, మరు సం॥ పురిటెన్యూక్రింద చేర్చవలెననియు, అందువల్ల పన్నులుకొంతవరకైన తగ్గగలవనియు డా॥ జియాయుద్దీనుగారు చెప్పిరి.

ఉద్యోగేతర అధ్యక్షుని కోరుట

ఇంగ్లాండులోవలె ఇండియాలోగూడ పబ్లిక్ అకౌంట్సు కమిటీకి ఉద్యోగేతరుడినే చేర్మానుగని యమించవలెనని ఆచార్య రంగాగారు కోరిరి. ఆర్థిక సభ్యుడు బొంబాయికి వెళ్లియుండగా, ఉద్యోగేతరుడు ఆ స్థానమునందు చాల బాగుగ పనిని నిర్వహించెనని ఆచార్యుడనెను. గ్రామోద్ధరణములాంటి ప్రత్యేక నిధులను ఆడిటు చేసిన తరువాత ఆ కమిటీకి చూపవలెనని రంగాగారు కోరిరి. ఆర్థిక సభ్యుడు బలీయుడని ప్రతీతి. కాని వానికిగూడ మిలిటరీ ఆర్థికములు లొంగుకున్నట్లున్నదని రంగాగారు అభిప్రాయపడిరి. పటాలముల ఆయుధములకొరకై ప్రత్యేక పరచబడిన మొత్తములు సరిహద్దు ప్రాంతపోరాటముక్రింద వినియోగపరచబడుచున్నట్లున్నదని రంగాగారు మెరబెట్టిరి. రిక్రూటింగు మెంటుకు బదులు, రైలుమార్గములను హెచ్చుచేసి, ఆసేవను బాగుచేయుటవల్ల, రిక్రూటింగుమెంటుయొక్క ఉద్దేశము నెరవేరునని రంగాగారు తెలిపిరి.

సర్ మహమద్ యాకూబ్ గారు

సర్ మహమ్మద్ యాకూబ్‌గారు ఒకప్పుడు పబ్లిక్ అకౌంట్సుకమిటీ సభ్యుడైయుండెను. తన అనుభవమునుబట్టి అరిడిల్లు హాస్యకరముగ నుండెనను. ఆ కమిటీయొక్క మిరియాల చేర్మెను, మద్రాసుహార్బరు చేరి బి. దాసుగారు మ్రింగుటకు మిసల కొరమనిపించియుండెను. (నవ్వు)

ఆ ముఖ్య కమిటీ నివేదిక రెండేండ్లయిన తరువాత చర్చింపబడుటయు, అదియు సభముగియు రోజులలో జరుగుటయు శోచనీయమని మూర

అసెంబ్లీ సభ

హర్తాలు దృశ్యము

కోరం లేకుండుట

ప్రజాప్రతినిధుల బిల్లులు

(అసోసియేటెడ్ స్పెషల్)

న్యూఢిల్లీ, ఏప్రిలు 1:—

నేడు అసెంబ్లీలో ప్రజాప్రతినిధుల బిల్లులు చర్చించురోజు. 85 మంది సభ్యులుమాత్రము వచ్చిరి.

ప్రతిపక్షసభ్యులు కూర్చొను బల్లలన్నియు ఖాళీగా నుండెను. రాష్ట్రములలో ప్రభుత్వ క్లిష్టపరిస్థితులగూర్చి ఏ. సి. దత్తాగారు ఉపపాదింప కోరిన అడ్జర్నమెంటు ప్రతిపాదనను, డాక్టర్ జయాసుద్దీనుఅహమ్మదుగారు పానిపటు ఉదంతమునుగూర్చి చర్చింపకోరిన అడ్జర్నమెంటు ప్రతిపాదనను గవర్నరు జెనరలు-యిన్-కౌన్సిలు త్రోసివేసినట్లు అధ్యక్షుడు ప్రకటించెను.

కృపాణధారణము

అంతట లాల్చందు నవల్రాయిగారు ఫిబ్రవరి 11-వ తేదీని 1873 భారత ఆయుధ ధారణ శాసనమును సవరింపవలెనని ఉపపాదించిన ప్రతిపాదనము చర్చ ప్రారంభింపబడెను. అందు వారు కృపాణములను గూడ నిషేధించవలెనని కోరియుండిరి. ఆ సవరణ బిల్లును సెలెక్టు కమిటీ విచారణకు పంపవలెనని వారి ఉపపాదన. జోషీగారు బిల్లు చర్చ నాపవలెననికోరిరి. సభ పల్చగా నుండుటవల్ల యీముఖ్యమగుబిల్లుపై సమగ్రముగ చర్చ జరుగజాలదని వారు సూచించిరి. లాల్చందు నవల్రాయిగారు, చాలమంది సిక్కు సభ్యులు యీ చర్చయందు పాల్గొన దలచినవారు రాలేదనిరి. (-యెందుకనిరా లేదు?- అని చాలమంది ఆరుపులు) అనివార్యములగు కారణములచేత రాజాలకుండవచ్చునని నవల్రాయిగారనిరి. (నవ్వు) ప్రభుత్వమువారు సెలెక్టుకమిటీ ఉపపాదన కంగీకరించిన పరే లేమన్న సభలోనికి అందరువచ్చి చర్చ జరిగేవరకు వ్యవధి నీయవలెనని వారు కోరిరి. ఎటులైనను చర్చ నాపుటలో అధ్యక్షుని యిష్టము.

అధ్యక్షుడు తనయిష్ట మేమియును లేదనియు, చర్చ సెందుకు ఆపవలెనో సరియైన కారణము చూపలేదనియు చర్చ జరగవలసినదని యుత్తరువుచేసిరి.

సర్ హెన్రీక్రెయికుగారు బిల్లును ప్రతిఘటించిరి. 1920 ఆయుధచట్టమును చేసినపుడు నిబంధనలు మార్చబడెననియు, రాష్ట్రీయ ప్రభుత్వములు యిట్టి ఆయుధధారణము నిరోధములవసరమైన కల్పించుట కధికార మీయబడెననియు, కృపాణధారణము భారతదేశమంతటను ఒప్పదగునుచుండ, బొంబాయి ప్రభుత్వము 9 అంగుళముల పొడుగుగల కృపాణమునే ధరింపవలెనని నిర్ణయించెననిరి. ఇందువల్లనైనను పంజాబులో నెంత పొడుగు కృపాణమునైన ధరింప వీలుండ, బొంబాయిలో పొడుగు తగ్గించుటయే చేయబడినది. ఇదియొక కష్టమని వారనుకొనలేదు. పంజాబునుండి బొంబాయిపోయిన వానికి శాసనవిరుద్ధముగ నేమైన జరిగినటుల తెలియ లేదనిరి.

నవల్రాయిగారు అడ్డువచ్చి బొంబాయిలోను సింధులోను అనేకసార్లు జరిగె ననిరి.

సర్ హెన్రీక్రెయికుగా రింకను ప్రసంగించుచు కృపాణము ఆత్మరక్షణమునకును, యితరులపై ప్రయోగించుటకు నుపయోగపడుచుండె ననియు, కృపాణమును ధరించినట్లు సిక్కు చెప్పినయెడల నిషేధములక్రింద చేర్చినటుల తీర్పులు కలవనియు, యీ బిల్లు నంగీకరించినయెడల బొంబాయి సిక్కు ధరించెడి కృపాణమునకు పొడుగులో నింత ఉండవలెనను నిర్ణయముతో యితరుల విషయమున నిరోధముండుననియు, అయినను యిపుడు వచ్చిన కష్టము లేమియును లేవనియు, యీ బిల్లునే అంగీకరించినయెడల మతకలహములు వచ్చినరోజులలో రాష్ట్రీయ ప్రభుత్వములు, యితర లెగలవారు కత్తులను ధరించరాదని యుత్తరవుచేయు నధికారము కలిగి సిక్కులనుమాత్రము కృపాణము ధరింపకుండ చేయజాలరని చెప్పి ప్రతిఘటించిరి.

లాల్చందు నవల్రాయిగారు తాము నిస్సహాయస్థితిలోనున్నట్లును, సభ నిండుగానుండిన కథయింకో విధముగ నుండెడిదనియు, ఇపుడు ప్రభుత్వసభ్యులును, మహమ్మదీయసభ్యులును ప్రతికూలముగ నుండిరనియు, అయినను యిపుడు అంగీకరింపగోరుట లేదనియు, సెలెక్టుకమిటీ విచారణకు పంపవలసినదిగ కోరుచుంటి మనియు, సిక్కులు కృపాణమును ధరించుటలో నిరోధములుండరాదనియు జెప్పిరి.

అంతట నవల్రాయిగారి ఉపపాదనము ఓటుకు పెట్టగా వోడిపోయినటుల ప్రకటింపబడెను.

నవల్రాయిగారు వోటు విభజన కావలెనని కోరిరి.

నల్గురు అనుకూలముగను మిగిలినవారందరును ప్రతికూలముగను వోటుచేసిరి.

సభ్యులు అధ్యక్షునికోరికపై వారివారి స్థానములలో నిల్గొనిరి.

జోషీగారు వోటు విభజన పద్ధతి నాక్షేపించిరి. అధ్యక్షుడు తమ కావిషయమున విచక్షణ కలదనిరి.

నవల్రాయిగారు మామూలుగా విభజన జరుపవలెననిరి.

అధ్యక్షు లంతేయనుచు నవల్రాయి, బజోరియా, గియాసుద్దీను, భాయి పరమానందుగారలు ఉపపాదన కనుకూలురుగ నుండినటులు జెప్పి వోడిపోయినటుల ప్రకటించిరి.

మరయతు శాసనము

అంతట హెచ్. యం. అబ్దుల్లాగారు మరయతుబిల్లు సెలెక్టు కమిటీకి పంపవలెనని ఉపపాదించిరి. ఆచారము ప్రకార మేర్పడు శాసనము మహమ్మదీయ ధర్మశాస్త్రముస్థానే పనిచేయరాదని యీబిల్లు ఉద్దేశము ఈవిషయమున నొకవారసత్వశాసనమున మాత్రము భేదాభిప్రాయ మున్నటుల చెప్పి ఆ విషయమును సెలెక్టుకమిటీలో తేల్చ వచ్చునని రి.

సర్ మహమ్మద్ యాకూబు గారు ఉపపాదనను బలపరచిరి.

సర్ యామీనుఖాను గారును బలపరచుచు పంజాబులో ఆచారశాసనమువల్ల స్త్రీలకు వారసత్వమున నష్టము కలుగుచుండె ననిరి.

బూలాంభికునరాంగుగారు ఆచారశాసనమువల్ల దావా లెక్కువగా నున్న విషయమును చెప్పిరి.

ఇంకను, పిరాబామాలానా షౌకతలీ, ఆజరలీ మాల్వీముర్తుజా గారలు యీ ఉపపాదనను బలపరచిరి.

ప్రభుత్వ పక్షమున సర్ హెన్రీ క్రెయికు గారు సెలెక్టు కమిటీ ప్రతిపాదనను బలపరచిరి. అందు బాగా మార్పులజరుగవలసియుండునని యు అక్కడలుండి వచ్చినపిదప మరియొకసారి ప్రజాభిప్రాయమును దెలుసుకొనుటకై ప్రకటింపవలెననియు కోరిరి. అంతట నీ యుపపాదనమును సభవారు అంగీకరించిరి.

మహమ్మదీయ వారసత్వము

అంతట సర్ మహమ్మదు యాకూబుగారు తమపేరనున్న బిల్లులలో రెండోదానిని ప్రతిపాదింప సభవారి అనుజ్ఞను కోరిరి. మొదటిది 13వ సంఖ్యగ నుండుటచేత అదృష్టవంతముకాదు. కాన 14-వ దాని నుపపాదింప గోరిరి. (నవ్వు)

ఒక మహమ్మదీయుడు విల్లు వ్రాయకుండా చనిపోయినపుడు రెండువరుసల పిల్లలు లేక అతని ఆస్తి ప్రభుత్వములోకలసిపోకుండ మనియ జాతికి సంక్రమింపవలెనని యీ బిల్లు కోరుచున్నది.

మహమ్మదీయుని ప్రజాభిప్రాయము కనుగొనుటకై ప్రకటింప వలెనని సర్ మహమ్మదు యాకూబుగారు కోరిరి.

సర్ హెన్రీ క్రెయికుగారు హోంమెంబరు, ఒప్పుకొన్నందున సభవా రంగీకరించిరి.

చందావసూళ్ల పాలనము

ప్రజలవద్ద చందాలు వసూలుచేసినపుడు ఆ డబ్బును సక్రమముగ పాలించుట అవసరమనియు వానినిగూర్చి ఎరియైన లెక్కలుంచవలెననియు, సర్ యాకూబుగారి రెండవబిల్లు కోరుచున్నది. సర్ మహమ్మదుగారు ఈబిల్లును ప్రజాభిప్రాయమునకై ప్రకటింపవలెనని యుపపాదించుటకు ముందు ప్రభుత్వ శాసనశాఖా కార్యదర్శి యస. జి. హెచ్. స్పెన్సుగారు లేచి 1935 భారత శాసనము నేటినుంచియు ఆ చరణలోనికి వచ్చుటచేత యిట్టిశాసనమును గావింపవలె నన్న ముందుగా గవర్నరు జెనరలుగారి అంగీకారముండవలెనని క్రమభంగముకలిగినటుల సూచించిరి.

సర్ యాకూబుగారు అసెంబ్లీకి యీ విషయముల సమానాధికారములు గలవనియు, యీ ఉపపాదనము ప్రజాభిప్రాయమును కనుగొనుటకే యనియు, అందు కొప్పుకొన్నయెడల తరువాత కావలసిన అంగీకారము బడయవచ్చు ననియు జెప్పిరి.

గవర్నరు జెనరలు అంగీకారమును ముందు పొందవలసియుండునని స్పెన్సుగారు వాదించిరి.

అప్పటి కధ్యక్షుస్థానమునున్న సర్ లెస్లీ హాడ్సనుగారు క్రమభంగమునంగీకరించి యీ విషయమును చర్చించుటకాసభ కధికారములేదని తీర్మానముచేసిరి.

భారతసముద్రతీర వ్యాపారము

భారతసముద్రతీర వ్యాపారమును కట్టుదిట్టచేయుటను గూర్చిన బిల్లును సెలెక్టుకమిటీ విచారణకు పంపవలసినదిగ సర్. ఏ. హెచ్. గజ్నవీగారు ఉపపాదించిరి. భారత నౌకావ్యాపారము సభివృద్ధి జేయుటయే యీబిల్లుయొక్క యుద్దేశమని వారు దెలిపిరి. ఇందు బ్రిటిషు ఇండియను వ్యాపారము భేదములేదు. ఇంతవర కనుభవము జూడగా మంచిపలుకుబడిగల కంపెనీ సముద్రతీర వ్యాపారమున కేట్లను తగ్గించియు రిబేట్లనిచ్చియు అక్రమ పోటీలకుదిగి నష్టముగలుగజేయవచ్చునని తేలెను. ఈ భయముతోనే భారతీయులు తమడబ్బును యీ వ్యాపారమునందు దించరైరి. భారతప్రభుత్వమువారి భయములేకుండ చేసినయెడల క్రొత్త మార్గముల భారతీయు పరిశ్రమాభివృద్ధిచేసిన వారయ్యెదరు. ఈబిల్లుప్రకారము కోరినది యెక్కువ లేదు. అక్రమముగా పోటీయున్నటుల గవర్నరు జెనరలుగారికి తృప్తికల్గినయెడల కనీసపుటేట్లను నిర్ణయించవలెననియు, లేదా రిబేట్లనిచ్చుటను మాన్పించవలెననియు, కనీసపు టేట్లను తగ్గించు సౌకర్యములు జరుగకుండ జేయవలెననియు కోరదమైనది. ఈసందర్భమున లండనులో బ్రిటిషు నౌకావ్యాపారము బాగుచేయుటకు చేయబడిన సౌకర్యములను వారు దెలియజేసిరి. బ్రిటిషు ఓడవ్యాపారస్థులే యితరదేశముల పోటీని గూర్చి చెప్పు సంగతులవివరించిరి. ఈ సందర్భములలో భారతనౌకావ్యాపారమున కెంతచేయవలసియుండునో వారు వివరించిరి. ప్రభుత్వమువారు యీ బిల్లును విశాలభావముతో పీక్షించి, గత పత్సరము స్టేటుకొన్సిలులో సమర్పించిన బిల్లు మోడీగారు తీసిన సంవేహములను దీయకుండవలెనని వారు కోరిరి. ప్రభుత్వమువారు న్యాయముగ నేమైన సవరణలను మార్పులను జేయగోరిన వారి అభ్యంతరము లేదనిరి.

ఇంకను సర్ గజ్నవీగారి ప్రసంగము పూర్తికాలేదు. నాలుగుగంటల దైనది. సభయందు కోరం లేకపోయెను. అధ్యక్షు డంతట సభను చాలించిరి. ఈచర్చ తిరిగి సిమ్లా సమావేశమున జరుగును. సభ తిరిగి లేపు సమావేశమగును.

భారత శాసన సభలో జాతీయపతాకములు

ప్రతిసభ్యుడు ఒకపతాకము తనవెంట నుంచుకొనుట

ప్రభుత్వసభ్యుని ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిలు 2:—

నేటిదినము భారత శాసనసభ భవనమంతియు మూడు రంగులతోకూడిన జాతీయపతాకములతో నిండిపోయెను. కాంగ్రెసు పక్షమునకు చేరిన ప్రతిసభ్యుడును తనగాంధిటోపీయం దొక చిన్న పతాకమునందుంచుకొని చేతిలో ఒకపతాకమును తీసికొనివచ్చి తనస్థానము యెదుట నుంచి కూర్చుండెను. నిన్నటిదినము జరిగిన హరతాళము సందర్భమున పోలీసువారు జాతీయపతాకములను స్వాధీనపరచుకొని నందులకు ఆక్షేపణ తెలుపుటకై కాంగ్రెసు పక్షపు శాసనసభ్యులు నేటిదినము ఈవిధమున ప్రవర్తించిరి. నేటిదినము శాసనసభలో ఈవిషయమై అసఫ్ అలిగారు ఒక అడ్జర్నను తీర్మానమునుకూడ ఉపపాదించిరి.

ప్రభుత్వసభ్యుని ఆక్షేపణ

ఈ సభ ప్రారంభముకాగానే సభానాయకుడగు సర్ ఫ్రాంకు నాయిసుగారు లేచి సభయందు ప్రదర్శింపబడు పతాకములను అధ్యక్షునికి చూపి ఇట్టి పతాకములను సభయందుంచుట క్రమవిరుద్ధముకాదాయని ప్రశ్నించిరి.

కాంగ్రెసుపక్షపు నాయకుడగు బుల్లాభాయి దేశాయిగారు లేచి ఇందు క్రమ విరుద్ధమేమియు లేదనియు సాయంకాలము 4 గంటలకు ప్రభుత్వమువారు ఈవిషయమై ఇంకను అధికముగ వినగలరని చెప్పిరి.

ఈచిహ్నములను తమ వంటిపైధరించుకొనుట ఉచితమని అధ్యక్షుడు సూచించెను.

(యు. ప్రె.)

10 రాష్ట్రములమంత్రులు అధికారమునుస్వీకరించుట

మదరాసు మంత్రులు

మదరాసు, ఏప్రెలు 1:—

ప్రధానమంత్రి:—సర్ కూర్మా వేంకటరెడ్డి నాయుడుగారు.

ఇతరమంత్రులు:—రావుబహదరు ఏ. టి. పన్నీరుసెల్వం, కుమారరాజా ముత్తియ్యాసెట్టి, ఆర్. ఎం. పంటు, పి. కాలిఫుల్లా, ఎం. సి. రాజాగార్లు.

బొంబాయి మంత్రులు

బొంబాయి, ఏప్రెలు 1:—

ప్రధానమంత్రి:—సర్ డి. బి. మావరుగారు.

ఇతర మంత్రులు:—సర్ ఎన్. టి. కంబ్లి, జమునాదాసు మెహతా, హుస్సేనాలీరహీంతుల్లాగార్లు హుస్సేనాలీగారు (అసెంబ్లీ సభ్యుడు కాకపోయినను క్రొత్తచట్టములో ప్రత్యేకనిబంధనను సరించి వీరినిగూడ మంత్రిగా నియమించిరి అని నిన్న బొంబాయి గవర్నరు ఆంతరంగిక కార్యదర్శి ప్రకటించెను.

సింధుదేశమున మంత్రివర్గము

కరాచీ, ఏప్రెలు 1:—

ప్రధాన మంత్రి:—సర్ గులాం హుస్సేను హిదాయతుల్లాగారు.

ఇతర మంత్రులు:—ముఖీగోవిందరాం, మీరు బందాలీఖానుగార్లు.

బెంగాలు మంత్రివర్గము

కలకత్తా, ఏప్రెలు 1:—

ప్రధానమంత్రి:—ఏ. కె. ఫజలులుహకుగారు.

ఇతర మంత్రులు:—ఎన్. ఆర్. సర్కారు, సర్ నజీముద్దీను, సర్ బి. పి. సింహరాయి, డక్కా నవాబు బహదరు, కాశిం బజారుమహారాజా, హెచ్. ఎస్. సుహరువార్దీ, నవాబు ముమరీపు హుస్సేను, మౌల్వీనౌమరాలీ, పి. డి. బైకుటు, ఎం. బి. ముల్లికుగార్లు.

బీహారులో మంత్రులు

పాట్నా, ఏప్రిలు 1:—

ప్రధానమంత్రి మహమదు యూనీసుగారు.

ఇతరమంత్రులు:—కుమార అజిత ప్రసాద సింహదేవు, బాబు గురుసహాయిలాలు, నవాబు ఖానుబహదరు అబ్దులు వహాబుఖాను గార్లు.

ఉత్కళము సమంత్రులు

కటకు, ఏప్రిలు 1:—

ప్రధానమంత్రి పర్లాకిమిడి మహారాజుగారు.

ఇతరమంత్రులు:—ఎం. జి. పట్నాయకు, లతఫరు రహిమానుగార్లు.

పంజాబులో మంత్రులు

లాహోరు, ఏప్రిలు 1:—

ప్రధానమంత్రి ఖాను ఖహదరు మెజరు సర్ సికిందరు హయతుఖానుగారు.

ఇతరమంత్రులు:—సర్ సుందరసింగు మజీఠియా, రావుబహదరు చౌదరిచౌతరాం, ఘనోహరలాలు, మాలికు ఖిజారు హయత్ ఖాను డివాన్, మియాన్ అబ్దుల్ హయిగార్లు.

అసాములో మంత్రులు

షిలాంగు, ఏప్రిల్ 1:—

ప్రధానమంత్రి, సర్ సయ్యదు మహమ్మదు సదుల్లాగారు.

ఇతరమంత్రులు:—రోహిణీకుమార చౌదరి, రివరెండు, జె. జె. ఎం. నికలసురాయ్, మదుల్ ఉలేమా మౌలానా అబ్దుల్ వహీదు, మహమ్మద్ వహీద్ గార్లు. మరియొక మంత్రిపేరు తరువాత ప్రకటింపబడును.

సరిహద్దురాష్ట్రమున మంత్రులు

పెషావర్, ఏప్రిల్ 1:—

ప్రధానమంత్రి:— సర్ సాహెబ్‌జాదా అబ్దుల్ ఖాయంఖాన్, కె. సి. ఐ. ఇ. గారు

ఇతరమంత్రులు:— హో॥ రాయ బహదూరు మెహరచందు ఖన్నా, హో॥ ఖాన్ బహదర్ ఫదల్లాఖాను, గార్లు.

బర్మా మంత్రులు

రంగూన్, ఏప్రియల్ 1:—

ప్రధానమంత్రి:—డా॥ భామాగారు.

ఇతరమంత్రులు:—యు. పా. టను, యు. పు. యు. హుటూను అంగుగ్యా సా. పే. తాతా వాడిమాంగ మాంగుగార్లు. (అ. ప్రె.)

లెజిస్లేటివు కౌన్సిలుకు సభ్యులను నియమించుట

మదరాసు కౌన్సిలు

మద్రాసు, ఏప్రిలు 1:—

1 సర్ కూర్మా వెంకటరెడ్డి నాయుడు
2 మహమ్మద్ ఉస్మాను
3 రై. హో. వి. యస్. శ్రీనివాసశాస్త్రి
4 కట్టమంచి రామలింగారెడ్డి
5 డా॥ పి. జె. థామస్
6 దివి॥ బి॥ ఆర్. శ్రీనివాసన్
7 హెన్సుమను సతి
8 రా॥ బి॥ యం. రామన్

గార్లను గవర్నరు మదరాసు కౌన్సిలులో సభ్యులనుగా నియమించెను. మరి యిద్దరిని గూడ నియమించుటకు గవర్నరుకు అధికార మున్నది గాని ప్రస్తుతమువారిని నియమించరని తెలిసినది.

ఉస్మాను, థామస్ గార్లు 9 ఏండ్లపరకును, సర్ కూర్మా, శ్రీనివాసశాస్త్రి, రామలింగారెడ్డిగార్లు 6 ఏండ్లపరకును, శ్రీనివాసన్, హెన్సుమనుసతి గార్లు మూడేండ్లపరకు సభ్యులుగా ఉందురు.

వార్తావళి

నూతన సంస్కరణములపట్ల ప్రతికూలాభిప్రాయమును ప్రకటించుటకై భారత దేశమునం దంతయు హర్తాళము 7
పాట్నాలో కాంగ్రెసు కార్యవంశు సభ్యులను జయప్రకాశనారాయణగారు మరి కొందరు అరెస్టు చేయబడుట 7
డిల్లీలో అరెస్టులు 7
నిర్ణీత సంఖ్య సభ్యులు లేనందున భారత శాసనసభా సమావేశము నిలిపివేయబడుట 5
కాంగ్రెసు పతాకములను పోలీసువారు స్వాధీనపరచుకొనుట- అసెంబ్లీలో అజ్జరసు మంటు తీర్మానము 5
భారత శాసనసభలో పబ్లికు అకౌంట్సు కమిటీ నివేదిక పై చర్చ 8
నూతనసంస్కరణములు అమలునకు తేబడుట రాజుగారి సందేశము 8



ఆంధ్రపత్రిక

1937-వ సం॥ ఏప్రిల్ నెల 2-వ తేది శుక్రవారము

హర్తాలు

నిన్న దేశమంతయును నూత్న సంస్కరణములు వద్దని యేకకంఠముగ పల్కినది. హర్తాలు జయప్రదముగ జరిగినది. కాంగ్రెసు తీర్మానము జయము గాంచినది. భారత సహాయ మంత్రి బట్లరుగారు యిది ఒక్కరోజు పని యని తలంచినను ఆ ఒక్కరోజులోనే భారతీయాదర్శము స్పష్టము చేయబడినది. ఈ హర్తాలు ఏవిధముగజరుగునో యనివేచియున్న "మాంచెస్టరు గార్డియను" యీ ఫలితముల గాంచి సంతసింపగలదు. ప్రభుత్వము వారును దేశముయొక్క అభిప్రాయము స్పష్ట మయ్యెనని దెలుసుకొనదగును.

ఆంధ్రదేశమునుండి వచ్చిన వార్తలు చాల ఉత్సాహమును గొల్పుచున్నవి. కాంగ్రెసు ఏ యుద్దేశముతో యెన్నికలందు పాల్గొనెనో ఆ యుద్దేశమును ఆంధ్రలోకము గ్రహించెనని నిన్న జయప్రదముగ శాంతముగ జరిగిన హర్తాలే చెప్పుచున్నది. కాంగ్రెసు నాయకులు మంత్రిపదవుల నంగీకరించుట లేదని విసర్జించినపుడు వారు వచ్చిన అవకాశమును జారవిడిచిరని ఆంధ్రలోకము తలంచుటలేదని నిన్న ప్రకటించినది. స్వరాజ్య సంరంభమున కాంగ్రెసు యేదారి తీసినను అందులకు ఆంధ్రదేశము సిద్ధముగ నుండునని యీమధ్య జరిగిన యెన్నికల ఫలితములును నిన్నటి జయప్రదమగు హర్తాలును విశదము చేసినవి.

దేశమంతటను యీహర్తాలు జయప్రదముగ జరిగెనన్న కాంగ్రెసుకు యెంతటిపలుకుబడి కలదో, స్వాతంత్ర్య పిపాస యే విధముగ నున్నదో తెలియగలదు. ఈ యుత్సాహమును ప్రకటించుటలో కొన్నిచోట్ల నిరోధములు కలిగినవి. కలకత్తాలో ఢిల్లీలో, పాట్నాలో, నిషేధపుటుత్తరువులీయబడినవి. సభలు ఊరేగింపులును నిషేధింపబడినవి. ఆయుత్తరువుల నుల్లంఘింపవలదని కాంగ్రెసు అధ్యక్షుడు ఉత్తరువు చేసియుండెను. ఉల్లంఘించినటుల వార్తలు రాలేదు. అయినను పాట్నాలో ఊరేగింపుచేయుటకు సోషలిస్టులు ప్రయత్నముచేయుచుండిరని కాంగ్రెసు కార్యనిర్వాహకసభ్యులును, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శియు నగు జయప్రకాశనారాయణగారినిన్ని మరికొందరినిన్ని అరెస్టుచేసినటుల దెలియుచున్నది. ఢిల్లీలో అరెస్టులుజరిగినవి. కాంగ్రెసు కార్మికపతాకములు తీసివేయబడినవి. ఎందుకీచర్యలని యడిగెదము. నిషేధపుటుత్తరువు లేనిచోట్ల శాంతముగ హర్తాలు జరిగినదనియు, ఊరేగింపులు సభలు శాంతముగ జరిగినవనియు దెలుసుకొనినపుడాయుత్తరువులకును చర్యలకును కారకులైనవా రేమని తలంచెదరో! అయినను కాంగ్రెసు శాంతమార్గముల నవలంబింపవలెననియే శాసించియుండెను. అధ్యక్షుడును ఆవిషయమును స్పష్టము చేసియుండెను. ముందేదో సంభవించునని దానిని నివారించునుద్దేశముతో [illegible] తప్ప మరియొక శాంతమార్గము లేదు. ఆతీర్మానములగావించిన స్థానికసంస్థలు సర్చార్జిభయము లేకుండ, తీర్మానమును రద్దుచేసినను లక్ష్యముచేయక తీర్మానానుసారము ఆచరించియుండుట గొప్ప విషయము. వీనినన్నింటిని ఆలోచించిన యెడల భారతదేశమున స్వాతంత్ర్య విషయమున రెండభిప్రాయములు లేవని స్పష్ట మగుటలేదా? ప్రభుత్వమువారి యంశము లెక్కచేయకుండుట సబబాయని యడిగెదము.

ఈ హర్తాలులో హిందూమహమ్మదీయభేదము లేకుండ సర్వులును పాల్గొనుటయు గొప్పవిశేషము. కొందరు మహమ్మదీయులు కొట్లనుమూయకపోవచ్చును. అట్టివారు హిందువులలో మాత్రము లేరా? సర్వసాధారణముగ నిన్నటిరోజున కాంగ్రెసు ఆదేశమును దేశ మంతయును ఆలించి ఆత్మ నిశ్చయమును వెల్లడించెను. అదియే ముఖ్యమగు విషయము. ఈ సంస్కరణములను మహమ్మదీయులు కావలె ననుచున్నారని కాని హిందువులు వద్దనుచున్నారని కాని భేదము తీయుటయు పొరపాటని తెలుసుకొనవలెను. అందరును కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీ నిర్మాణము కావించి భారత దేశమునకు దగిన ప్రభుత్వవిధానమును నిర్మింప గోరుచున్నారు. ఆ కోరికకు ప్రాతికూల్యముగలుగకుండచేయు భారము దేశముమీదనేఉన్నది. కాంగ్రెసు విధించిన మార్గముల ననుసరించుటలో దేశముతోడ్పాటే కావలసినది. దానిని సమకూర్చుకొనుటకే కాంగ్రెసు కార్యక్రమము విధించబడినదనియు దెలుసుకొనవలెను. అందరును కాంగ్రెసు సభ్యులై ఖద్దరును ధరించి నిర్మాణ కార్యక్రమము సఫలము జేయుటకు స్థిరసంకల్పులైనయెడల ప్రభుత్వ విధానము మారకుండునా? అందు దేశమునకు విశ్వాసము కావలయును. హర్తాలువంటికార్యములతో బాటు నిర్మాణ కార్యములును జరుగవలయును. శాసనసభలకీవల జరుగవలసిన దాపనియే. ఈ నెల చాల ముఖ్యమైనది. మొదటిరోజున సంస్కరణములు వద్దని నిరూపించి వెంటనే జాతీయవారమున నిర్మాణ కార్యక్రమము ననుష్ఠించుటకును సన్నివేశము కలిగినది. జాతీయవారము యీనెల 6 వ తేదీనుండి ప్రారంభము కానున్నను నేటినుండియును ప్రయత్నములు జరుగు ననియు స్వాతంత్ర్యప్రకటనము గావింపబడునని యు నమ్ముచున్నాము.

స్వాతంత్ర్యము: మంత్రులు!

రాష్ట్రీయ స్వాతంత్ర్యము పేరుతో నిన్న రాజప్రకటనము వెలువడినది. రాష్ట్రములందు గవర్నరులు నూతనాధికారముల వహించిరి. మంత్రులును రాజభక్తిప్రమాణముల గొని నూతనోద్యోగము స్వీకరించిరి.

కాంగ్రెసు అధిక సంఖ్యాకముగ గెల్చిన ఆరు రాష్ట్రములలోను ఒక్క సంయుక్తరాష్ట్రములలో దప్ప, యేదో విధముగ మంత్రివర్గము నిర్మింపబడినది. వారి స్థితిలో మంత్రులుగ నుండుట కంగీకరించిరో పరిస్థితులందరకును దెలిసినవే. సంయుక్త రాష్ట్రమున ఛత్రినవాబుగారు మంత్రివర్గమును నిర్మింప తటపటాయించుచుండ తక్కిన అయిదు రాష్ట్రములలోను యేర్పడెనన్న యిచట అధిక సంఖ్యాకబలము వారికి గలదనియా? ఏమాత్రమును లేదు. అయినను మంత్రి[illegible]మును నిర్మింపవలసినదిగ గవర్న[illegible]రోరిరి. వారు నిర్మించిరి. ఈ సం[illegible] నెందుకు నిర్మింప గోరిరో బీహారు గవర్నరుగారును, ఎందుకు నిర్మించిరో మధ్యరాష్ట్ర ప్రధాని ఇ. రాఘవేంద్ర రావు గారును ఒరిస్సా ప్రధాని పర్లాకిమిడిరాజుగారును, బొంబాయి ప్రధానియు ప్రకటనల గావించిరి. అవి యేమాత్రమును స్పష్టికరముగ లేవని వానిని చదివినవెంటనే తెలియగలదు. వారి యాశయములు వారికి దగినట్లే యున్నవి. అయినను దేశమున నధిక సంఖ్యాకబలము గల పక్షము కోరిన కోర్కె యెట్టిదో గవర్నరుల నెట్టి హామీ కావలెనని కోరిరో కొంచె మాలోచించినయెడల ఈ ఆరు రాష్ట్రములలో మంత్రివర్గ నిర్మాణము జరుగకుండ గవర్నరులే సర్వాధ్యక్షతలను వహించి యుండెడివారు. రాష్ట్రీయ స్వాతంత్ర్యము నిజ రూపమున వెలువడుటకు మంచి యవకాశమును గలుగజేసి యుండెడివారు. ఇపుడు చట్టమున్న విధమునే పనిచేసి గవర్నరులు ప్రత్యేకాధికారములను వినియోగించకుండ చేసెద మన్న యెడల సాధ్యమగునో కాదో శాసనసభల సమావేశముజేసి చూడవలెను. ఏదో కొంత చేసినను చేసినటుల తృప్తిపొందువారికి చెప్పవలసిన దేమియును లేదు. కాని కాంగ్రెసుఆశయము లెట్టివో, వారుకోరినహామీ యెట్టిదో మాంచెస్టరుగార్డియనుపత్రికయు, లోధియనుప్రభువును గ్రహించినంత మాత్రము ఇపుడు మంత్రివర్గము నిర్మించినవారు గ్రహింపకుండుట విచారకరము. ఒకవేళ ప్రభుత్వమువారు కాంగ్రెసు కోరినటుల హామీ నిచ్చుటకు ఒడంబడినయెడల ఈ మంత్రులు ఖాళీ చేయవచ్చును. కాని ఆ ఒడంబడిక కలుగుటకు సరియైనపరిస్థితి యేర్పడుటకును వారు మంత్రివర్గముల నిర్మింపకున్న యుక్తముగ నుండెడిదికాదా? చట్టముప్రకారము వారికి సంక్రమించు నధికారములున్ననుప్రజాబాహుళ్యము వారి నెన్నుకొనియుండెనా? మద్రాసులో జూచిన యెడల ప్రధాని మాత్యులు సర్. కే. వి. రెడ్డినాయుడుగారేసభకును యెన్నుకొనబడలేదు. తుదకు కాన్సిలుసభ్యులుగ నామినేటు చేయబడిరి. మిగతావారందరును, ఒక్క యం. సి. రాజాగారుతప్ప, ప్రత్యేకనియోజకవర్గముల కెన్నుకొనబడినవారే. అట్టి మంత్రివర్గముతో ప్రారంభమైన రాష్ట్రీయ స్వాతంత్ర్యమును జూచి మురియువా రెవరు?

మహమ్మదీయులు - కాంగ్రెసు

పండితజవహర్లాలుగారు తలపెట్టిన కార్యము చాలముఖ్యమైనది. మహమ్మదీయులనందరను కాంగ్రెసు సభ్యులుగ జేర్చవలసిన యవసరమును దెల్పుచు రాష్ట్రీయకాంగ్రెసుసంఘములకు విజ్ఞప్తిచేసియుండిరి. ఈ సందర్భముల మౌలానా అబ్దులుకలాం అజదుగారును శరచ్చంద్రబోసుగారును చేసిన ప్రకటనలును చాల ముఖ్యములు.

గాంధిమహాత్ముడు కాంగ్రెసు కార్యక్రమము నడుప ప్రారంభించిననాడే హిందూమహమ్మదీయసఖ్యముయొక్క ప్రాముఖ్యమును దెల్పి యందులకుపాటుపడెను. ఆలీసోదరులను వెంటనిడుకొని ఆసేతుహిమాచలము పర్యటనము చేసెను. అయినను కొంతకాలమునకు వారును తీవ్రప్రచారము మానుకొనిరి. కాని హిందూమహమ్మదీయ సఖ్యముయొక్క అవసరమునుగూర్చి మాత్రము వారుస్పష్టపరచుచుండిరి. నేడు పండిత జవహర్లాలుగారు ఈసమస్యనుపరీక్షించు మార్గము వేరు. ఆర్థికముగ జూచుచున్నారు. దేశమంతయును మహాదారిద్ర్యములోబడిఉండుటయు, నిర్వ్యాపారత్వములో మునిగి యుండుటయు తదుద్ధరణమును వారికి ముఖ్యముగ దోచెను. ఆ సమస్య అన్ని మతముల వారికిని ఒకటే యనియు, భారత దేశమునకు స్వపరిపాలనము లభించినగాని యియ్యది పరిష్కారము కాజాలదనియు స్పష్టము చేయుచు నీ విషయమున నెటుల మతభేదము లుండరాదో స్పష్టము చేయుచుండిరి. ఎన్నికల ప్రచారమున గల్గిన యనుభవములను వారు స్మరించుచు నీ కార్యమునకు గడంగిరి. ఇందు అన్నిరాష్ట్రములును తోడ్పడు ననియే వారు నమ్ముచున్నారు.

ఆంధ్రదేశమున రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ మీ విషయమున పని చేయుననుటకు సందియము లేదు. మహమ్మదీయులలో కాంగ్రెసు ప్రచారము జేయుట ముఖ్యమని గ్రహించిన యువకు లాంధ్రదేశమున నెందరో గలరు. ఈ సారి కాంగ్రెసుసభ్యులను జేర్చుటలో ప్రతి గ్రామమునందును పట్టణమునందును మహమ్మదీయులను సభ్యులుగ జేర్చుటకు దగినన్ని ప్రయత్నములు జరుగుననియు నమ్మెదము. "మహమ్మదీయ జన సామాన్యమున ఆర్థిక పద్ధతుల కొంచెము ప్రచారము కావలసియున్నది" అని శరచ్చంద్రబోసుగారు చెప్పియుండిరి. ఖద్దరు యొక్క ప్రాముఖ్యమును వారికి నెరిగించి మద్య నిషేధము యొక్క ప్రాముఖ్యమును వారికి దెల్పి, భారత జాతీయసమస్యలను వారికి దెలియజేసినయెడల వారు కాంగ్రెసులో జేరకుండ వేరుగ నుందురని తలంప వీలు లేదు. ఈ ప్రచారము జేయువారికీ సమస్య యొక్క ప్రాముఖ్యము వ్యక్తము కావలయును. కాంగ్రెసు ప్రజాసంపర్కము నెక్కువ చేయవలెనను మాటల కర్థము మహమ్మదీయ లోకమున గూడ జరుగవలెనని విశదపరచుట యుక్తముగనున్నది. హిందూ మహమ్మదీయ సమస్య కుదురుటకును యింతకన్న ఇంకొకమార్గము లేదు. ఇయ్యది యీ విధముగ సఫలమగుననియు నమ్మెదము.

అసఫాలీగారి అడ్జర్నమెంటు తీర్మానము

అధ్యక్షుని అనుమతి

న్యూఢిల్లీ, ఏప్రియల్ 2:—

నిన్న డిల్లీనగరమున కాంగ్రెసువాదులపై బడికొట్టి, అరెస్టుచేసిన విషయమునగూర్చి చర్చించుటకుగాను అవకాశము కోరుచు అసఫాలీగారు భారత శాసనసభలో ఉపపాదింప దలచిన అడ్జర్నమెంటు తీర్మానమునకు భారత శాసనసభాధ్యక్షుడు అనుమతి యొసంగి, నేటి సాయంకాలము 4 Koటలకు పైతీర్మానమును సభలో ఉపపాదించుటకు అవకాశ మొసంగిరి. (అ. ప్రె.)

మహమ్మదీయులను కాంగ్రెస్‌లో చేర్చవలసిన ఆవశ్యకత

రాష్ట్రీయ కాంగ్రెసు సంఘములకు పండిత నెహ్రూగారి ఉత్తరువు

ఇందులకై కాంగ్రెసులో ఒక శాఖ యేర్పరుపబడును

అలహాబాదు, మార్చి 31:—

రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములన్నిటికి పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు ఈ క్రింది ప్రకటనము జారీచేయుచున్నారు.—

మనము ఎడ్డెకాక ప్రచారము గావించుచుండినప్పుడును, దరిమిలాను గూడ కాంగ్రెసువారికిని మహమ్మదీయ ప్రజలకును యెక్కువ సంబంధము కలుగజేయువిషయమై చర్చలు విశేషముగా జరుగుచుండెను. మనమెచ్చటికి వెళ్లినను కాంగ్రెసు సందేశమును వినుటకు మహమ్మదీయులు ఆతురతజూపుచుండిరి. మనము కోరినట్లు చేయుటకు గూడ వారు సంసిద్ధులై యుండిరి. స్వాతంత్ర్య పోరాటమున యితరులతో బాటు వారును పాటుపడుటకు వారు యిష్టముగా నుండిరి. కాని వారిలో మనము యిదివరకు పనిచేసి యుండక పోవుట చేతను సుశిక్షితులైన మహమ్మదీయ ప్రచారకులు మనకు యెక్కువగా లేక పోవుట చేతను మహమ్మదీయులలో కలిగిన ఈ శ్రద్ధను ప్రబోధమును మనము ఉపయోగించుకొనుటకు వీలు కలగకపోయెను. అప్పటి నుండియు ఈ విషయమును కాంగ్రెసు నాయకులు శ్రద్ధతో నాలోచించుచుండిరి. మన స్వాతంత్ర పోరాటమునకు యిప్పటికంటె యెక్కువమంది ప్రజలు తోడ్పడుటకుగాను మహమ్మదీయులను హెచ్చుగా కాంగ్రెసులో చేర్చుట అవసరమని కాంగ్రెస్ నాయకులచే తలపబడుచుండెను. స్వాతంత్ర్య సమస్య, దారిద్ర్యము, నిరుద్యోగము బాపు సమస్యలున్నను ముఖ్య సమస్యలనుగూర్చి విచారించునప్పుడు మహమ్మదీయ సామాన్య ప్రజలకును భేదమేమియు లేదని మనకు తెలియగలదు. ధనికులను కొలది మహమ్మదీయులకే యిట్టిరి భేదములగూడ స్నేహదృష్టితోడను, ఉదారబుద్ధితో డనువిచారించుచో పరిష్కరింపపడుట సుకరమే యగును.

కావున కాంగ్రెసులో మహమ్మదీయులను చేర్చుట మన మొదట కర్తవ్యము. మహమ్మదీయులు అధికసంఖ్యాకులుగా కాంగ్రెసునందు సభ్యత్వము వహించువారుకాంగ్రెసు కార్యక్రమములో హెచ్చుగా శ్రద్ధగైకొని కాంగ్రెసు పాలిసీని నిర్ణయించుటకు తోడ్పడెదరు. కనుక మీ సంఘమువారు యీ విషయమై ప్రత్యేక శ్రద్ధవహించి, మహమ్మదీయ సభ్యులను చేర్చుటకు వెంటనే చర్యగైకొనవలసినది. మన ప్రచారకులువెళ్లి అడిగినంతనే మహమ్మదీయులు అధిక సంఖ్యాకులుగా కాంగ్రెసులో చేరుదురని నాకు తెలియును. పట్టణములలోను, పల్లెలలోనుగూడ ఈ పని చేయుటకు ప్రతి రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘమువారు ఒక ప్రత్యేక ఉపసంఘమును నియమింపవలెను. పాలిసీని అ. భా. కా. సంఘమువారు నిర్ణయింపరు. అది రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములవారిపని. మహమ్మదీయులను కాంగ్రెసులో చేర్చి, కాంగ్రెస్ పనులలో మహమ్మదీయులకు శ్రద్ధ హెచ్చించుట రాష్ట్రీయ కమిటీలపనియై యున్నది, ఈపనిని ప్రత్యేకముగా మహమ్మదీయులచే చేయింపరాదు. కాంగ్రెస్ వారులు చేయవలెను.

ఇందులకై అ. భా. కా. కమిటీ కార్యాలయము ఒక శాఖను ప్రత్యేకముగా ప్రారంభించుచున్నది రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములకు కావలసినట్లనో కరపత్రములు యిత్యాది అ. భా. కా. సంఘముచే సప్లయిచేయబడును. రాష్ట్రములలో మహమ్మదీయప్రజలను కాంగ్రెసులో చేర్చుసంఘములు రాష్ట్రీయకాంగ్రెస్ సంఘముల వారికిందపనిచేయును ఈ సంఘములు అనగా నివను, ప్రావిన్షియల్ ముస్లిమ్ మ్యాస్ కాంటాక్టు కమిటీలు అ. భా. కా. కమిటీ కార్యాలయముతో సరాసరి సంబంధము కలిగియుండుట వాంఛనీయము.

ఇంకొకవిషయము కరపత్రములు ఉరుదూ భాషలో ప్రకటింపబడుటలేదనియు, అందువలన మహమ్మదీయులలో నసేకులు మన కార్యక్రమమునుగూర్చి యెరుంగరనియు మాకార్యాలయమునకు తెలియుచున్నది. ఈమాటనిజమే కనుక నోటీసులను ఉర్దూలో జారీచేయవలసినదని మీరు జిల్లాతాలూకాసంఘములకు తెలుపవలసినది. ఇది పంజాబు, డిల్లి సంయుక్తరాష్ట్రములకును, యితరరాష్ట్రములయందలి పెద్దపట్టణములకును వర్తించును.ఈసందర్భమున జరుగుచున్నపనినితెలుపుచు మీరు అప్పుడప్పుడు నివేదికలు పంపినచో సంతసింతును.

* * *

మౌలానా అబ్దుల్ కలాం అజద్ గారికృషి

అలహాబాదు, మార్చి 31:—

మహమ్మదీయులను హెచ్చుగా కాంగ్రెసులో చేర్చు నుద్దేశ్యముతో మౌలానా అబ్దుల్ కలమ్ అజదుగారికి కొంతమంది స్థానిక మహమ్మదీయ నాయకులును సంప్రదింపులు జరిగినట్లును, ఈ సభకు పండిత జవహర్లాల్ నెహ్రూగారు గూడ వెళ్లినట్లును తెలియుచున్నది. సంయుక్త రాష్ట్రీయ సందలి కాంగ్రెస్ అభిమానులను మహమ్మదీయుల సభ జరుపుటకు నిశ్చయింపబడెను. కాంగ్రెసు క్రీడును అంగీకరించు మహమ్మదీయులుఅంతటితో సంతృప్తి జెందక యితర మహమ్మదీయులను గూడ కాంగ్రెసులో చేర్చవలెనని చర్చలలో నంగీకరింపబడినట్లు నమ్మబడుచున్నది. మహమ్మదీయ జనసామాన్యమునందు చేయదగిన పనిని నిర్ణయించుటకు రాష్ట్రీయ ముస్లిమ్ కాంగ్రెసువాదుల సభయొక్క ఉద్దేశ్యమై యుండును. మహమ్మదీయులలో కాంగ్రెసు పచారమును ప్రారంభించుటకు మౌలానా అబ్దుల్‌కలమ్ అజద్‌గారు పద్ధతుల నాలోచించుచున్నారు. వెంటనే అ. భా. కా. కమిటీలో యిందుకై ఒకశాఖ యేర్పరుపబడును. ఈ శాఖకు అ. భా. కా. సంఘ ఆర్థికశాఖలో పనిచేయుచున్న చాలా అప్రాఫ్‌గారు అధికారిగా నుందురు. (అ. ప్రె.)

హిందూ మహమ్మదీయ ప్రజల సమస్యలకు భేదములేదు

శరచ్చంద్రబోసుగారి ప్రసంగము

కలకత్తా, మార్చి 31:—

ఇండియన్ జర్నలిస్టు అసోసియేషన్‌లో పత్రికా విలేఖరులతో సంభాషించుచు "నూతన రాజ్యాంగవిధానము క్రింద నేర్పడు శాసనసభలలో విచక్షణలేకుండ నాశనము చేయుటకు కాంగ్రెస్‌పార్టీ ఆశయముకాదు." అని శరచ్చంద్రబోసుగారు చెప్పిరి. వార్తా తీర్మానమును ఆమోదించినచో నిర్మాణ కార్యక్రమమును తాము కొనసాగించినవా రసరుదుమని ఆయన చెప్పెను. ప్రస్తుత రాజ్యాంగవిధానముద్వారా నేమియు సాధింపదగినది లేదనియు, భారతీయుల ఆర్థిక దుస్థితి యెంతమాత్రమును తగ్గదనియు ఆయన చెప్పెను.

కాంగ్రెసులో మహమ్మదీయుల స్థితిని గూర్చి వివరించుచు కాంగ్రెసువారు ప్రయత్నములు గావించుచో బెంగాలులో చాలమందిని కాంగ్రెసులోనికి దెచ్చుటకు అవకాశములు కలవని ఆయన చెప్పెను. హిందూ జనసామాన్యపు సమస్యలకును మహమ్మదీయ జనసామాన్యపు సమస్యలకును భేదము లేదని ఆయన చెప్పెను. మహమ్మదీయ జనసామాన్యమునందు ప్రచారము చేయుట అవసరమనియు, ఈ ప్రచారము ఆర్థిక సమస్యల నాధారము చేసికొని యుండవలెననియు ఆయన చెప్పెను. (అ. ప్రె.)

శాసన సభ్యత్వమునకు నాగేశ్వరరావుపంతులు గారిరాజీనామా

ఎసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ వారంగీకరించుట

పార్టీవార్షికసమావేశము

న్యూఢిల్లీ, మార్చి 31.—

భారతీ శాసన సభ యందలి కాంగ్రెసు పార్టీ వారు నేటి మధ్యాహ్నము తమ వార్షిక సమావేశమును జరిపిరి. రాబోవు సంవత్సరమునకు బూలాభాయ్ దేశాయిగారు పార్టీ నాయకుడుగాను సత్యమూర్తిగారు డిప్యుటీ లీడరుగాను ఎన్నుకొనబడిరి. ఎన్. వి. గాడ్గిల్ గారును, అసఫాలీగారును కార్యదర్శులుగా నెన్నుకొనబడిరి. ప్రొఫెసరు రంగా గారు లెక్కలను తయారు చేయు శాఖకు (స్టాటస్టిక్స్) కార్యదర్శిగా నెన్నుకొనబడెను. జోగేంద్రసింగుగారు చీఫ్‌విప్‌గాను (సమావేశకర్త) సత్యనారాయణసింహా, అనంతశయనం అయ్యంగారు గారలు సహాయ సమావేశకర్తలుగాను, సేట్ గోవిందదాసుగారు కోశాధిపతిగాను ఎన్నుకొనబడిరి. డా॥ దేశ్‌ముఖ్. బి. దాసు, ఎన్. సి. చందర్, మహమ్మద్ కాజీస్యాదానా, శ్రీ ప్రకాశ్, వర్మ, శ్యామలాల్ గారలు కార్యవర్గసభ్యులుగా నెన్నుకొనబడిరి.

దాదాపు పార్టీ సభ్యులందరును హాజరైరి. 1936 సం॥ డిసెంబరు 31 తారీఖుతో సంతమను సంవత్సరపు నివేదిక ఆమోదింపబడెను. ఆడిటరు రిపోర్టుగూడ ఆమోదింపబడెను సేట్ కాన్సిలు సభ్యులను పార్టీలో అసోసియేట్ మెంబర్లుగా చేర్చుకొనుట విషయమై చర్చవచ్చెను. ఈవిషయము రాబోవు పార్టీ సభవరకు ఆపుచేయబడెను.

నూతన రాజ్యాంగ విధానమునకు అసమ్మతి తెలుపుటకు గాను ఏప్రిల్ 1వ తారీఖున కాంగ్రెస్ సభ్యులెవ్వరును సభకు వెళ్లరా దనితీర్మానింపబడెను. జబ్బుగా నుండుట వలన ఈసమావేశము అంతమైనప్పటి నుండియు శాసన సభ్యత్వమునకు కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు రాజీనామా నిచ్చుటకు సభవారంగీకరించిరి.

ప్రజాప్రతినిధిపరిషత్తు విషయమై జాడా హన్స్‌రాజ్‌గారి పేరనున్న తీర్మానమును పార్టీవారు విచారించిరి. తీర్మానము అ. భా. కా. సంఘమువారి నిర్ణయమునకు అనుకూలముగా లేదనియు, దానికి అనుకూలముగా చేయవలెననియు కొందరు అభిప్రాయమును వెల్లడించిరి. ఇట్లు చేయబడునని తలంపబడుచున్నది. (అ. ప్రె. స్పె.)

తీర్మానమును గవర్నరు జనరలు నిరాకరించుట

న్యూఢిల్లీ, మార్చి 31:—

భారత ప్రజలకు అంగీకారమైన రాజ్యాంగ విధానమును తయారుచేయుటకు ప్రజాప్రతినిధి పరిషత్తును సమావేశపరుపవలెనను కాంగ్రెస్ తీర్మానము గవర్నరు జనరలుచే 21 ఏ నిబంధన క్రింద, అనగా ప్రజాక్షేమమునకు భంగము కలుగజయకుండనది విచారింపబడజాలదను కారణమున నిరాకరింపబడెనని యునైటెడ్ ప్రెస్‌వాటికి తెలియుచున్నది. (అ. ప్రె.)

భారతప్రభుత్వ చట్టము: భారతజాతి అసమ్మతి

దేశమున వివిధ ప్రాంతములందు హర్తాలు

ఢిల్లీ, పాట్నాలో అరెస్టులు

వద్దన్నకొద్దీ యొసంగిన భారతప్రభుత్వచట్టమును భారతజాతిబహిరంగముగా ఆక్షేపించినది. భారతజాతీయ కాంగ్రెసు ఆజ్ఞానుసారము జాతి అంతయు నూతన సంస్కరణ విధానముపట్ల అసమ్మతిని వెల్లడించుటకు హర్తాలు జరిగెను. వివిధ ప్రాంతములందు శాంతముగా ఊరేగింపులు, బహిరంగసభలు జరిగినవి. సభలకు విచ్చేసిన అత్యధికసంఖ్యాకులు నూతన సంస్కరణవిధానమును తుదముట్టింపవలెనను దృఢసంకల్పమును ప్రకటించిరి.

కాంగ్రెసు కార్యసంఘసభ్యుడగు జయప్రకాశనారాయణగారిని మరికొందరిని పాట్నాలో నిషేధపుటుత్తరువు ఉల్లంఘించి యూరేగింపు సాగించినందులకు అరెస్టు చేసినటుల తెలియుచున్నది. ఢిల్లీలోగూడ పలువురిని అరెస్టుచేసిరి. అరెస్టయినవారిలో శ్రీమతి సత్యవతిదేవిగారుగూడ గలరు.

చెన్నపురిలో హర్తాలు

మద్రాసు, ఏప్రిల్ 2:—

నూతనసంస్కరణ విధానముపట్ల అసమ్మతిని వెల్లడింపవలసినదని భారతజాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించిన విన్నపమునకనుగుణముగ చెన్నపురిలో నిన్న హర్తాలు జయప్రదముగా సాగించిరి.

జార్జిటౌన్‌లోని ప్రధానవీధులు పాడుపెట్టినవిగా కన్పించుచుండెను. బండ్లుమాత్రము నడుచున్నవి. బర్కన్‌మాంగర్ వీధి, దేవరాజమొదలివీధి గిడ్డంగి వీధులలోనున్న దుకాణముల నన్నిటిని మూసివేసిరి. కొత్వాల్ బజారులోని పెద్దవర్తకులు దుకాణములను మూసివేసిరి. హర్తాలు నగరమున వివిధ ప్రాంతములందు జయప్రదముగా సాగినది. నగరములోని ముఖ్యమైన మార్కెటులన్నిటిని మూసివేసిరి. ఈవినింగుబజారు, చైనాబజారు, ఎస్‌ప్లనేడ్‌లలో అక్కడక్కడ కొన్ని దుకాణములు మాత్రమే తెఱచిరి.

సాహుకార్‌పేటలోనిబులియన్‌మార్కెటు, వాల్‌టాక్సు రోడులోని ధాన్యపు మార్కెటు తెఱువకలేదు. బ్రాడ్వేలోని దుకాణముల నన్నిటిని మూసివేసిరి.

కాఫీగూడ లేకుండుట

జార్జిటౌన్, మౌంటురోడు, తిరువల్లిక్కేణి లోని పేరున్న కాఫీహోటళ్లన్నీ మూసివేసిరి. తమలపాకు దుకాణములు, వీధులలోని చిన్న చిన్న అంగళ్లుగూడ కట్టివెట్టిరి.

జిన్నాగారి విన్నపము

హర్తాలు జరుపవద్దనికోరు జిన్నాగారి విన్నపముగల కరపత్రములను మొన్నసాయంకాలము నగరమున పంచిపెట్టిరి. ముస్లిందుకాణములను కొన్నిటిని నిన్న తెఱచిరి.

పోలీసు బందోబస్తు

నూతన సంస్కరణవిధానముపట్ల అసమ్మతిని వెల్లడించుటకుగాను సాగించుకార్యక్రమ మంతా శాంతముగా జరుగునటుల శ్రద్ధవహించుటకుగాను నిన్న నగరమున పోలీసుబందోబస్తు చేసిరి. నగరమున వివిధప్రాంతములందు పోలీసువారు మోటారుబస్సులలో తిరుగుచుండిరి. వీరుకాకుండా లాఠీలతో పోలీసువారు కొందరు ముఖ్యమైన వ్యాపారప్రాంతములం దుండిరి.

కార్పొరేషన్ పాఠశాలలు

క్రిందటి మంగళవారమునాడు మదరాసు మునిసిపలు కార్పొరేషన్‌వారామోదించిన తీర్మానము ననుసరించుగా నిన్న కార్పొరేషన్ కార్యాలయములను పాఠశాలలను మూసివేసిరి. మైలాపూరు, రాయపేట మాంబళం, పరకువాకం, పెరంబూరు, చాకలిపేట, నగరము చుట్టు ప్రక్కలనున్న తదితర ప్రాంతములందు గూడ హర్తాలు జయప్రదముగా సాగినది.

యూరేగింపు

ఉదయము ట్రివెలర్‌టేకిన్ నుండి స్థానిక కాంగ్రెసు సభవారి యాజమాన్యమున యూరేగింపు సాగించిరి. "దాస్యమును రూపుమాపుడు. మాచే తయారుచేబడిన సంస్కరణ విధానమునే మేము కోరుచున్నాము" అను ప్రకటనలను వీరు వెంటబెట్టుకొని వెళ్లిరి. ప్రధాన వీధులందు వీరు యూరేగింపు సాగించి, దేవరాజ దేవాలయము దగ్గర శ్రీ, యం. రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతను సభ జరిపి అఖిలభారత కాంగ్రెసు సంఘువారు ప్రకటించిన తీర్మానమున కనుగుణముగా నుండు తీర్మానమును సభ వారు ఆమోదించిరి.

మూర్ మార్కెటులో ఒకటి రెండు ముస్లిం దుకాణములు తప్ప తక్కినవాటి నన్నిటిని మూసివేసిరి. పింకెన్‌హాం రోడులోని కలపదుకాణములు, పురుసేటలోని దుకాణములు గూడ మూసివేసిరి.

విద్యార్థుల పట్టుదల

నిన్న ఉదయము విద్యార్థులు కొందరు తిరువల్లిక్కేణిలోని హిందూ హైస్కూలు ముందుచేరి స్కూలు విద్యార్థులకు, అధికారులకు హర్తాలు చేయమని విన్నవించిరి. పోలీసువారు రాగానే గుంపు చెదరిపోయినది.

వార్తాపత్రికలు

ఆంధ్రపత్రిక, ఇండియన్ యక్సుప్రెస్, దినమణి, స్వదేశమిత్రన్, ఆనందవికటన్, జయభారతి పత్రికలు నిన్న వెలువడ లేదు. హిందూ, మదరాసు మెయిలు, జస్టిస్ పత్రికలు మాత్రము హర్తాలులో చేరక మామూలుప్రకారము పనిచేసినవి.

యూరేగింపులు

నగరమున వివిధ ప్రాంతములందు నిన్న సాయంకాలము యూరేగింపులను సాగించిరి. అన్ని శాంతముగా కొనసాగినవి. పోలీసువారు గూడ యూరేగింపు వెంటవచ్చి రాకపోకలకు ఇబ్బంది కలుగకుండు నటుల శ్రద్ధవహించిరి.

రాయపేటలోని కాంగ్రెసు భవనము నుండి పెద్ద యూరేగింపు బయలుదేరినది. మౌంటు రోడ్డు, వాలాజారోడ్డు గుండా వెళ్లి తిరువల్లిక్కేణి సముద్రతీరమున చేరిరి. ఇందు మేయరు శ్రీ కె. శ్రీ రాములునాయుడు. కె. భాష్యం, యస్. హాలాస్యం, పి. యం. ఆదికేశవులునాయకరు, యం. భక్తవత్సలం. యస్. యస్. వరదాచారి, టి. చెంగల్వరాయన్‌గార్లు తదితరులు ఇందుపాల్గొనిరి. శ్రీ కె. భాష్యంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. అధ్యక్షుడు సభవారికి హర్తాలు సంగతిసందర్భములను విశదపఱచిరి. నూతనసంస్కరణవిధానముపట్ల అసమ్మతిని వెల్లడించు తీర్మానమును సభవారేకగ్రీవముగా ఆమోదించిరి. శ్రీమాన్ వి. రాజగోపాలాచారిగారు హర్తాలు ముఖ్యోద్దేశమును స్పష్టపఱచిరి.

ఆంధ్రకాంగ్రెసు సంఘమువారి యూరేగింపు

మదరాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెసు సంఘమువారి యజమాన్యమున నిన్నసాయంకాలము గొప్ప యూరేగింపు 91 గిడ్డంగివీధి, యునైటెడ్ నేషనల్ ఇన్‌షూరెన్సు కంపెనీ భవనమునుండి బయలుదేరినది. శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, గద్దెరంగయ్యనాయుడు, కన్నేపల్లి సత్యనారాయణ, భాగవతుల సుబ్బరామయ్య, పి. వి. సుబ్బారావు, బి. యస్. శర్మగార్లు మున్నగు ప్రముఖులు జాతీయ పతాకములతో జయజయధ్వనులు చెలరేగుచుండగా పారుక్ టౌన్, చైనాబజారు గుండా వచ్చిరి. అత్యధిక సంఖ్యాకులు చైనాబజారులో ఊరేగింపులో చేరిరి. పైకోర్టు సముద్రతీరమున శ్రీయుత టంగుటూరు ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిపిరి.

సభలో శ్రీయుత బులుసు సాంబమూర్తిగారి క్రిందితీర్మానము ఉపపాదించిరి.

"1935 సం॥ భారత ప్రభుత్వ చట్టము భారతదేశమున సామ్రాజ్యాధికారమును బలపఱచుటకే భారతీయులను చిరకాలము దాస్యమునం దుంచుటకె ఈ చట్టము అనుకూలించు చున్నది. భారత రాజకీయ ఆర్థికసమస్యల విషయమై ఎల్లకాలము వైటివారు అధికారము చలాయించుటకు భారతీయులు సమ్మతింపరు. అవసరమును బట్టి తమ యభీష్టానుసారము జాతీయ అభివృద్ధికి అనుకూలించురీతిగా మెలంగుటకు సంపూర్ణ స్వాతంత్ర్యముండునట్టి భారతీయుల చేతనే తయారు చేయబడినట్టియు సంస్కరణ విధానమునకే భారతీయులు సమ్మతించెదరు. రాజ్యాధికారమంతయును ప్రజలయధీనము చేయు ప్రజా ప్రభుత్వమునే భారతీయులు కోరుచున్నారు. అట్టి విధానమును భారతీయులే తయారు చేసుకొన గలరు. యుక్త వయస్కులకు ఓటింగు హక్కు ఉండవలెను. ఇట్టి ఓటర్లచే ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధి పంచాయితికే దేశసంస్కరణ విధానమును నిర్ణయించు అధికార మేర్పడవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

"నూతన సంస్కరణ విధానమును ఈసభవారు ఖండించు, సాంతము పనికిరాదని నిరాకరించుచున్నారు. భారతీయులు తమకు పనికిరాదనుచున్న ఈ సంస్కరణ విధానమును తొలగింపవలెనని ఈ సభవారు కోరుచున్నారు."

ఆంగ్లమున శ్రీ సాంబమూర్తిగారు చదివిన తీర్మానమును శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు తెలుగున తర్జుమాచేసిరి. సభవా రేకగ్రీవముగా పైతీర్మానమును ఆమోదించిరి.

సోషలిస్టు పార్టీసభ

మదరాసు కాంగ్రెసు సోషలిస్టు పార్టీవారి యాజమాన్యమున నిన్న సాయంకాలము పీపుల్సు పార్కునుండి గొప్పయూరోగింపు బయలుదేరి ప్రధానవీధులందు ఊరేగుచు హైకోర్టు సముద్రతీరమునచేరెను. 'రక్షణలు - ప్రత్యేకాధికారములు' అను ప్రకటనలుగల బొమ్మనుగూడ వీరు తమ జాతీయ పతాకములతోపాటు ఊరేగించుచు తీసుకొనివచ్చిరి. ఈ బొమ్మ అత్యధిక సంఖ్యాకుల దృష్టిని ఆకర్షించినది. సముద్రతీరమున శ్రీ. ఎ. కె. పిళ్లైగారి (మలబారు) అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. నూతన సంస్కరణ విధానముయొక్క నిరుపయోగమునుగూర్చి సభలో శ్రీ. బి. శ్రీనివాసరావు, మాణిక్యం, ఎలంగో జీవానందం, ఎ. జి. వెంకటాచారిగార్లు మున్నగు ప్రముఖులు ఉపన్యసించిరి. 'నూతనసంస్కరణ విధానము' అను పేరున ఉన్న బొమ్మకు నిప్పంటించిరి. బొమ్మతగులబడిన తర్వాత సభ ముగిసెను.

* * *

రాయపురములో సభ

మదరాసు, ఏప్రిలు 2:—

రాయపురం కాంగ్రెసు సభ యాజమాన్యమున నిన్న ఏప్రిలు 1-వ తేదీని హర్తాలు సందర్భమున రాత్రి 7 గం. రాయపురం కలపడిపోయందు శ్రీ టి. వి. వెంకటాచారి బి. ఏ. బి. యల్. అడ్వకేటుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను. అధ్యక్షుడు ప్రారంభమున ఉపన్యసించుచు ప్రస్తుత రాజ్యాంగ చట్టముయొక్క నిరర్థకత్వమును బాగుగ విమర్శించి త్వరలోనే బహుశా తిరిగి జరుగునట్టి ఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెసువారినే యిప్పటికన్నను ఎక్కువగ ఎన్నుకొని దేశీయులకు కాంగ్రెసువారు తప్ప మరెవరు ప్రతినిధులు కాజాలరను విషయమును ప్రభుత్వమువారు చక్కగ గ్రహించులాగున జేయవలెనని కోరిరి.

శ్రీ ఆర్. టి. సుందరరాజన్‌గారు తరువాత మాట్లాడుచూ నూతన రాజ్యాంగము వలని అప్రయోజనమునుగూర్చి కొంతవిమర్శించి భారతీయులు వద్దనినను నేటిదినమునుండి అమలులో తేబడుచున్న బూటక రాష్ట్రీయ స్వపరిపాలనచట్టము పట్ల అసమ్మతిని నిరసనమును ప్రకటించు తీర్మానమును ఆమోదించి భారతజాతీయకాంగ్రెసునం దభిమానము ప్రజలు ప్రకటింపవలెనని కోరిరి,

శ్రీ కే. దక్షిణామూర్తిగారు తీర్మానమును ప్రతిపాదించిరి. తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడెను. అధ్యక్షునికి సభవారికి వందనము లాచరించినపిదప రాత్రి 8-15 గం. సభ మహాత్మా గాంధికి జై అను ధ్వానములతో ముగిసెను.

రాయపురమునందు హర్తాలు

రాయపురం, తండియార్పేటలందు సంపూర్ణముగను, శాంతముగను హర్తాలు నిన్నటి రోజున జరిగెను. బజారులోని అంగళ్లన్నియును, కాఫీ హోటళ్లును మూయబడెను. జాలరివాండ్రు కూడా చేపలు పట్టుటకు వెళ్లలేదు. గణేశ అల్యామిని యం ఫ్యాక్టరీ, టి. యం. సి. యస్. శాఖ స్థానిక పాఠశాలలు కూడా మూయబడెను.

డిల్లీపోలీసు ఉత్తరువు

క్రొత్త డిల్లీ, మార్చి 31.—

బైటవారు బలవంతము పెట్టుట వలన ఎవరును ఏప్రియల్ 1వ తేదీ తమ వ్యాపారమును మూసవలసిన అవసరము లేదనియు దుకాణములను మూయవలసిన గత్యంతరము లేదనియు కోరిన వారికి పోలీసువారు సహాయము చేసెదరనియు హెచ్చరిక గావించుచు డిల్లీపోలీసు సూపరింటెండెంటు గావించిన ప్రకటనపత్రులను నగరమున పంచిపెట్టిరి.

15 మంది ప్రచారకుల అరెస్టు

క్రొత్తడిల్లీ ఏప్రియల్ 1:—

కాంగ్రెసు ఆజ్ఞానుసారము హర్తాలు జరుపవలెననియు పనులకు పోవద్దనియు పనివాండ్రను సమ్మతి పఱుప ప్రయత్నించరను నేరాలోపణకు నేటి ఉదయము 7-30 గంటలకు 15 మంది కాంగ్రెసు ప్రచారకులను అరెస్టు చేసిరి.

హర్తాలు

నూతన సంస్కరణ విధానము పట్ల అసమ్మతిని వెల్లడించుటకుగాను డిల్లీలో నేడు హర్తాలు జరిపిరి. మార్కెటుల నన్నిటిని మూసివేసిరి. గుఱ్ఱపుబండ్లుగాని, బస్సులు గాని, లారీలు గాని వీధులలో కన్పించలేదు. నగరమున పోలీసు బందోబస్తు బాగుగానున్నది.

రాకపోకలకు ఆటంకము కలిగించిరను నేరాలోపణకు శ్రీమతి సత్యవతిదేవి, నరసింహం, శివన్, హుకుంసింగ్‌గార్లను ఇంకా పలువురు కాంగ్రెసు వాదులను అరెస్టుచేసిరి.

స్టేట్సుమన్ తప్ప మిగత వార్తాపత్రికలకార్యాలయములను మూసివేసిరి.

ఊరేగింపు

అసఫాలీ, శ్రీ మోహన్‌లాల్ సాగ్జన, ప్రొఫెసరు యస్. జి. రంగాగార్లు తదితర కాంగ్రెసు భారతశాసనసభ్యుల నాయకత్వమున అరమైలు పొడుగున గొప్ప యూరేగింపు నేటి ఉదయము క్వీన్సుగార్డెన్సు నుండి బయలుదేరినది. జమైతు ఉలేమా నాయకుల యాజమాన్యమున సాగించిన యూరేగింపు కాంగ్రెసు యూరేగింపులో చేరెను. నగరమున ప్రధాన వీధులందు యూరేగి, అజద్ పార్కు చేరిరి.

బహిరంగ సభ

శ్రీయుత బూలాభాయిదేశాయిగారి అధ్యక్షతను సాయంకాలము క్వీన్సుగార్డెన్సులో బ్రహ్మాండమగు బహిరంగ సభ జరిగెను. శ్రీమతి సరోజినీదేవి, పండిత గోవిందవల్లభపంతు, డాక్టరు భగవాన్‌దాసు, అసఫాలీ, ఫరీద్ అన్సారీ, మౌలానా అబ్దుల్ మజీజ్‌గార్లు సభలో ఉపన్యసించుచు నూతన సంస్కరణ విధానమును భారతీయులు తిరస్కరింప వలసిన ఆవశ్యకతను విశదపఱచిరి. నూతన సంస్కరణ విధానమును నిరాకరించుచు దీనిని తొలగింప వలెనని కోరుచు సభవారు తీర్మానించిరి.

అడ్జర్నమెంటు తీర్మానములు

అశాంతియుగా కాంగ్రెసు వాదులను అరెస్టు చేసి, కాంగ్రెసు పతాకమునకు అవమానమును చేకూర్చిన విషయమును గూర్చి చర్చించుటకు గాను అవకాశము కోరుచు అసఫాలీగారు భారత శాసనసభలో అడ్జర్నమెంటు తీర్మానమును ఉపపాదింపదలచి ముందుగా తెలియజేసిరి.

కాంగ్రెసు ప్రకటించిన హర్తాలు సందర్భమున స్థానిక కాంగ్రెసు నాయకులను, వాలంటీర్లను అరెస్టు చేసిరి. అత్యవసరమైన ఈ సమస్యను గూర్చి చర్చించు అవకాశ మొసంగ వలెనని కోరుచు అవినాసిలింగంచెట్టిగారు భారత శాసనసభలో తీర్మానమును ఉపపాదింప దలచి ముందుగా తెలియ జేసిరి.

పాట్నాలో అరెస్టు

పాట్నా, ఏప్రియల్ 1:—

పాట్నాలో నేడు శాంతముగా హర్తాలు జరిగినది. దుకాణములన్నిటిని మూసివేసిరి. కాంగ్రెసు వాలంటీర్లు జాతీయ పతాకములతో యూరేగింపు సాగించిరి. బండ్ల రాకపోకలు తగ్గెను. బస్సులలో ప్రయాణీకులు అంతగా లేరు. పోలీసు బందోబస్తు చేసిరి.

144 సెక్షన్ ఉత్తరవు

మునిసిపాలిటీ ప్రధాన వీధులందు యూరేగింపులను సాగింపవద్దని హెచ్చరిక గావించు 144 సెక్షన్ ఉత్తరవులను జయప్రకాశ నారాయణ, రాంబిక్షు, బెఖ్‌పూరి రాంసింగ్, ఆకాలి, కృష్ణప్రసన్న, బాసవన్ సింగ, అబ్దుల్ బకిగార్లకు జిల్లామేజస్ట్రేటు జారీ చేసిరి.

ఊరేగింపు ప్రధానవీధిపండా సాగించుటకు ప్రయత్నించుచుండగా జయప్రకాశ నారాయణ, రాబిక్షు, బెఖ్‌పూరి, చక్రవర్తిదేవి, బాసవన్‌సింగ్, బక్షీఖాన్, అనీసర్‌రాహ్మాన్‌గార్లను అరెస్టుచేసి, కాంగ్రెసు పతాకములను పోలీసువారు స్వాధీన పఱచుకొనిరి.

సెర్చిలైటు, నవశక్తి పత్రికలు నేడు వెలువడలేదు. బాబు రాజేంద్రప్రసాదుగారు రెండు బహిరంగసభలో నూతన సంస్కరణవిధానము పట్ల నసమ్మతిని వెల్లడించు తీర్మానమును ఆమోదించిరి.

కాంగ్రెసు మైదానమున జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించుచు నూతన సంస్కరణ విధానమును తొలగించి, వానిస్థానే భారతీయులు తమకు అనుకూలించు సంస్కరణ విధానమును తయారుచేసికొనవలెనని చెప్పిరి.

భారతదేశమునకు స్వాతంత్ర్యము వచ్చేటంతవరకు భారతీయులు విధివిరామములేకుండా పని చేయవలసినదే - అని రాజేంద్రబాబు సభవారిని ప్రోత్సహించిరి.

డాక్టరు సయ్యదు మహమ్మదుగారు సభలో ఉపన్యసించుచు నూతన సంస్కరణ విధానము గవర్నరులకు సంపూర్ణాధికార మొసంగు చున్నదని చెప్పిరి.

బెంగుళూరులో హర్తాలు

బెంగుళూరు, ఏప్రిల్ 1:—

భారతజాతీయ కాంగ్రెసు ఆజ్ఞానుసారము దేశీయదినపత్రికలను తాయినాడు, జనవాణి కార్యాలయములను నేడు మూసివేసిరి. నగరమున హర్తాలు శాంతముగా జరుగుచున్నది.

లక్నోలో హర్తాలు

లక్నో, ఏప్రిల్ 1:—

రైల్వే వర్కుషాపునుండి ఒక యూరేగింపు మిల్లుల నుండి మరొక యూరేగింపు బయలుదేరినవి. ఇందు అత్యధికసంఖ్యాకులు కార్మికులు పాల్గొనిరి. నగరమున ప్రధాన వీధులందు ఊరేగి మైదానమున చేరి బ్రహ్మాండమగు బహిరంగ సభ జరిపిరి. సభకు సి. బి. గుప్తగారు అధ్యక్షతవహించిరి. నూతనసంస్కరణ విధానము పట్ల అసమ్మతిని వెల్లడించు తీర్మానము సభ వారు ఆమోదించిరి.

హర్తాలు శాంతముగాను జయప్రదముగాను సాగినవి. కాంగ్రెసుప్రచారకులు, ముస్లింవాలంటీర్లు, మితవాదనాయకులు నగరమున ప్రచారము సాగించిరి. మునిసిపలు కార్యాలయములను, విద్యాసంస్థలను మూసివేసిరి.

విశ్వవిద్యాలయమున పరీక్షలు, ఎగ్జామినర్లసానుభూతి

విశ్వవిద్యాలయమున పరీక్షలు సాగనునేయున్నవి. ఎగ్జామినర్లు కానివారు హర్తాలుజరిపిరి. హర్తాలుపట్ల తమ సానుభూతిని వెల్లడించుటకుగాను ఎగ్జామినర్లు తమస్థానములలోనే ఒకనిమిషము నిలబడిరి.

నగరమున మేజస్ట్రేటు, పోలీసుసూపరింటెండెంటు పరిస్థితులను గమనించుచుండిరి.

నాగపూరులో కొంతవరకు హర్తాలు

నాగపూరు, ఏప్రిల్ 1:—

నూతనసంస్కరణవిధానముపట్ల అసమ్మతిని వెల్లడించుటకుగాను నేడు నగరమున కొంతవరకు హర్తాలు జరిపిరి. భారతవర్తకులు తమ మిల్లులను మూసివేసిరి. ప్రతిమార్కెటు మూసివేసిరి. ముస్లింవర్తకులు సివిల్ లైన్సులో మామూలు వ్యాపారమును సాగించుచుండిరి. సాయంకాలము ఊరేగింపు చిట్నీస్‌పార్కులో బహిరంగసభ జరిగెను.

పాలవర్తకుల హర్తాలు

కరాచీ, ఏప్రియల్ 1:—

నూతన సంస్కరణ విధానముపట్ల అసమ్మతిని వెల్లడించుటకుగాను కరాచీ అంతట హర్తాలు శాంతముగాను, జయప్రదముగాను సాగించిరి. మునిసిపలు కార్యాలయములను, పాఠశాలలను, స్థానిక మార్కెటులను మూసివేసిరి. పాలవర్తకులుగూడ పలువురు సమ్మెలో చేరిరి. కార్మికులు పనికి వెళ్లలేదు. మునిసిపలు మార్కెటులను, అక్కడక్కడ దుకాణములను తెఱచిరి.

కాంగ్రెసు ప్రముఖులు ప్రధాన వీధులందు ఊరేగింపు సాగించిరి. ఖలిక్ దినాహాలులో జరిగిన బహిరంగసభలో నూతన సంస్కరణ విధానముపట్ల అసమ్మతిని వెల్లడించు తీర్మానమును ఆమోదించిరి. జాతీయ వార్తాపత్రికల కార్యాలయములను నేడు మూసివేసిరి.

పోలీసువారు పతాకమును తీసుకొనుట

రంగూన్, ఏప్రియల్ 1:—

డోబమ అసోసియేషన్ వారు నూతన సంస్కరణ విధానముపట్ల అసమ్మతిని వెల్లడించుటకుగాను ప్రధాన వీధులందు యూరేగింపు సాగించిరి. అంతా శాంతముగా జరిగినది. విప్లవాందోళన ప్రకటన పతాకమును మాత్రము పోలీసువారు స్వాధీన పఱచుకొనిరి.

కటకములో హర్తాలు

కటకము, ఏప్రియల్ 1:—

కటకములో హర్తాలు జయప్రదముగా సాగినది. దుకాణములన్ని మూసివేసిరి. రిక్షాలుగూడ పనిచేయలేదు. కాంగ్రెసు పార్టీనాయకుడగు విశ్వనాథదాసుగారి నాయకత్వమున గొప్ప యూరేంపు సాగించిరి. పౌరులు యూరేగింపులోని వారిపై పువ్వులను వెదజల్లిరి. కీర్తనలు పాడుచు మేళతాళములతో వీరు యూరేగింపు సాగించిరి.

పూనాలో విద్యార్థుల యూరేగింపు

పూనా, ఏప్రియల్ 1:—

నగరమున వివిధ ప్రాంతములందు హర్తాలు జరిపిరి. నేటి ఉదయము నల్లజండాలతో విద్యార్థుల యూరేగింపు సాగించిరి. దుకాణములు, మిల్లులు, కాఫీ హోటళ్లలో చాల భాగము, జాతీయ పత్రికలు హర్తాలు చేసెను.

షోలాపూర్‌వాడ కొటదగ్గర జరిగిన బహిరంగ సభలో హిందూవులు, శిక్కులు, మహమ్మదీయులు, స్త్రీలు పురుషులు చాలమంది పాల్గొనిరి. మంత్రివర్గమునకు తోడ్పడిన డెమొక్రాటిక్ స్వరాజ్య పార్టీవారిని చర్యను ఖండించుచు సభలోపలు గురు ఉపన్యసించిరి. నూతన సంస్కరణ విధానము పట్ల అసమ్మతిని వెల్లడించు తీర్మానమును సభవారు ఆమోదించిరి.

యువజన సంఘమువారు సభానంతరము నల్లగుడ్డలో చుట్టిన 1935 సం॥ భారత ప్రభుత్వచట్టము ప్రతి నొకటి తగులబెట్టిరి.

డెమొక్రాట్సుపట్ల సభవారికి ఎక్కువ ఆగ్రహముండెను. మంత్రివర్గమును ఖండించుచు వీరు తీర్మానించిరి. సభకువచ్చిన ఇద్దరు డెమొక్రాటులను కొట్టిరి. లేనిచో అంతా శాంతముగా జరిగెనని చెప్పవచ్చును.

సరిహద్దురాష్ట్రము హర్తాలు

పెషావరు, ఏప్రియల్ 1:—

బాణులో తప్ప సరిహద్దు రాష్ట్రములోని వివిధప్రాంతములందు కొంతభాగము హర్తాలు జరిగినటుల తెలియుచున్నది. పెషావరుజిల్లాలో టాక్సి డ్రైవర్లు హర్తాలు చేసిరి. నిషేధపుటుత్తరవు అమలునందున్నందున పెషావరులో పరిహద్దు సోషలిస్టు పార్టీ సభ తప్ప, తదితర కాంగ్రెసు అధికార కార్యక్రమమును ఏమియు సాగింపలేదు. అంతట్ల శాంతముగా నుండెను.

చిటగాంగు హిందువుల హర్తాలు

చిటగాంగు, ఏప్రియల్ 1:—

హిందూదుకాణములను మూసివేసిరి. మహమ్మదీయులందు చేరలేదు. నూతనసంస్కరణవిధానము అమలులోనికి వచ్చు దినమగుటచే మహమ్మదీయులు నేటి ఉదయము యూరేగింపు సాగించిరి. కుస్తీ పందెమునుగూడ ఏర్పాటుచేసిరి. సాయంకాలము జరిగిన కాంగ్రెసు సభలో అఖిలభారత కాంగ్రెసు తీర్మానమును ఆమోదించిరి.

విద్యార్థులు గూడ హరతాళము జరుపుట

అలహాబాదు, ఏప్రియల్ 1:—

చౌక్‌లో ఆరుదుకాణములు తప్ప అలహాబాదు వర్తకులందరు హర్తాలు జయప్రదముగా సాగించిరి. బండ్లుగూడ చాలభాగము నిలిచిపోయినవి. విద్యార్థులుగూడ హర్తాలు జరిపిరి. ఒక పాఠశాలలో హర్తాలు సందర్భమున అల్లరి జరిగినటుల తెలియుచున్నది. హిందువులు, మహమ్మదీయులు అందరు హర్తాలు జరిపిరి. పాఠశాలలు చాలవరకు పాడుపడినవిగా కన్పించుచున్నవి. ఉదయము తెఱచినవాటిని కొన్నింటిని సాయంకాలము మూయవలసి వచ్చెను. విద్యార్థులు చాలమంది వీధులలో యూరేగిరి. సాయంకాలము హిందువులు, ముహమ్మదీయులు 10 వేలమందికి పైగా గొప్ప యూరేగింపుసాగించిరి. ఎఱ్ఱజండాలను, నూతనసంస్కరణ శ్మశానపెట్టెనుగూడ వెంట తీసుకొనివచ్చి పురుషోత్తమదాసు పార్కు చేరిరి. అస్వస్థతిగానున్నను పండిత జవహర్‌లాల్ నెహ్రూగారుహాజరైరి. వీరి అధ్యక్షతనుబ్రహ్మాండమగు బహిరంగసభ జరిగెను. అలహాబాదు పౌరులను వీరు అభినందించిరి. కాంగ్రెసు తీర్మానముతో తామేకీభవించెదమనివీరు చెప్పిరి. నూతన సంస్కరణ విధానముపట్ల అసమ్మతినివెల్లడించుచు సభవారు తీర్మానమును ఆమోదించిరి.

కాశీలో హర్తాలు

కాశి, ఏప్రియల్ 1—నేడు హర్తాలు కాశిలో జయప్రదముగాసాగినదిముస్లిం దుకాణములలోగూడచాలభాగము మూసివేసిరి. పురమందిరమున పండిత మదనమోహనుని నాగేశ్వ్యాగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో నూతన సంస్కరణ విధానముపట్ల అసమ్మతిని వెల్లడించు తీర్మానమును సభవారు ఆమోదించిరి.

ల్యాల్‌పూరులో హర్తాలు

ల్యాల్‌పూరు, ఏప్రియల్ 1:—

మునిసిపలు కార్యాలయములను, పాఠశాలను మూసివేయవలెనని కోరుచు పురపాలకసంఘము వారు ఆమోదించిన తీర్మానమును డిప్యూటీ కమీషనరు సస్పెండు చేసిరి. ల్యాల్‌పూరులో హర్తాలు జయప్రదముగా సాగినది. బజారులను, మార్కెట్టులను, ఫాక్టరీలను మిల్లులను మూసివేసిరి. బండ్లుగూడహర్తాలుచేసెను. కొంతముస్లిం దుకాణములనుమాత్రము తెఱచిరి. పెద్దసంఘ స్థానిక గుడ్డల మిల్లులపైకి దాడివెడలిరి. మిల్లు యజమాని మిల్లును మూసివేయవలసివచ్చెను. నేటి సాయంకాలము లాహోరు కాంగ్రెసు నాయకులు బహిరంగసభలో ఉపన్యసించెదరు.

చికిత్సాలయములనుగూడ మూసివేయుట

కాన్పూరు, ఏప్రియల్ 1:—

కాన్పూరు, హిందువులు, మహమ్మదీయులు నూతన సంస్కరణవిధానముపట్ల తమ అసమ్మతిని వెల్లడించుటకుగాను హర్తాలుచేసిరి. పాఠశాలలను, హోటళ్లు ప్రయివేటు డిస్పెన్సరీలను గూడ మూసివేసిరి రోడ్డు ప్రక్కలనుండు కాలిబాటలపై చిల్లరవ్యాపారము చేయువారు గూడ తమ పేరము కట్టివెట్టిరి. సాయంకాలము గొప్ప యూరేగింపు సాగించిరి. నల్లజెండాలతోమహమ్మదీయు లిందు పాల్గొనిరి.

కాంగ్రెసు సభ్యులను చేర్చుట

లాహోరు, ఏప్రియల్ 1:—

హిందువులు, మహమ్మదీయులు ఏకమై హర్తాలు జయప్రదముగా సాగించిరి. మియాన్ ఇఫ్తికార్ ఉద్దీన్‌గారు ఢిల్లీగేటు వెలుపలకాంగ్రెస్ పతాకోత్సవమును జరుపుచు మహమ్మదీయులు వందలు, వేలు కాంగ్రెసులో సభ్యులుగా చేరవలెనని విన్నవించిరి. కాంగ్రెసునాయకులు ఈ అవకాశమును గైకొని చాలమందిని కాంగ్రెసు సభ్యులుగా చేర్చుకొనిరి.

పంజాబులో హర్తాలు

పంజాబులో వివిధ ప్రాంతము లందు హర్తాలుజయప్రదముగా సాగినది. పెషావరులో మహమ్మదీయు లిందుచేరలేదు. రావల్‌పిండిలో మోటారు యూనియన్ వారి తీర్మానము ప్రకారము మూరీ, శ్రీనగరు, కోహుల, పేషావరు, లాహోరువెళ్లే బస్సులు నిలిచిపోయినవి. లాహోరులో ప్రధానమైన బస్సు సర్వీసు హర్తాలు జరిపెను.

ఆలిఘర్‌లో హర్తాలు

ఆలిఘర్, ఏప్రియల్ 1:—

నేడు జరిగిన హర్తాలులో మహమ్మదీయులు గూడ చేరిరి. వ్యాపారమునంతా కట్టివెట్టిరి. నల్లజెండాలతో గొప్ప యూరేగింపు సాగించిరి. ఎడ్వర్డుపార్కులో జరిగిన బహిరంగసభకులాలా జ్వాలాప్రసాదుగారు అధ్యక్షత వహించిరి. నూతన సంస్కరణవిధానముపట్ల అసమ్మతిని వెల్లడించు తీర్మానమును సభవారు ఆమోదించిరి.

బొంబాయిలో హర్తాలు

వాలంటీర్ల అరెస్టు

బొంబాయి, ఏప్రియల్ 1:—

నూతన సంస్కరణ విధానముపట్ల అసమ్మతిని వెల్లడించుటకుగాను బొంబాయి నగరమున నేడు హర్తాలు జయప్రదముగా సాగించిరి. నుడ్డలు, ధాన్యము, నూలు, పట్టు, బులియన్ తదితర వ్యాపారమంతా నేడు నిలిపివేసిరి. కొన్ని మిల్లులను మూసివేసిరి.

కాంగ్రెసు వాదులు త్రివర్ణపతాకములతో సైకిళ్లపై ప్రచారము సాగించిరి. నగరములో ఉత్తర ప్రాంతమున 12 మంది కాంగ్రెసు వాలంటీర్లను అరెస్టు చేసిరి.

నాలుగు ఊరేగింపులు చ

వ్యాయామక్రీడలు

యం. సి. సి. యొక్క కడపటి ఆట

ఆక్లాండు, ఏప్రిలు 1.—

యం. సి. సి జట్టు పర్యటనమున కడపటి క్రికెటు ఆట నేటిదినము ఆక్లాండు వెల్లింగ్టను సంయుక్తపట్టితో ప్రారంభ మాయెను ఆక్లాండు వెల్లింగ్టను జట్టు మొదట ఆడి 183 పరుపులకు అందరు అవుటయిరి (వైట్లా 93 పరుపులతో అవుటు గాకుండిరి. వెరటీ 64 పరుపులకు 4 గురిని కాస్సను 73 పరుపులకు ముగ్గురిని అవుటు జేసిరి.

యం. సి. సి వారు తమ 1 వ ఇన్నింగులో సాయంకాలము ఆట ముగిసినపుడు ఎవరూ అవుటు గాక 56 పరుపులు జేసి యుండిరి (వయాట్ అవుటు గాక 30, వర్తింగ్టన్ అవుటు గాక 19.)

* * * *

టిల్డెన్, పెర్రీని ఓడించుట

పిట్సుబర్గు, మార్చి 13:—

పెర్రీగారికిని, టిల్డెనుగారికిని జరుగుచున్న టెన్నిసు పోటీలలో టిల్డెను పెర్రీని 6-2, 8-10, 6-3, 6-3 తో ఓడించిరి. (రూటరు)

బర్మాప్రభుత్వ ప్రకటనము

రంగూన్, ఏప్రిల్ 1:—

బర్మామంత్రి బర్మాప్రభుత్వ చట్టములో 140 సెక్షనుప్రకారము సర్ హ్యూస్టీ పెన్సెక్ జి. సి. ఐ. ఇ. కే. సి. ఎస్. ఐ. జె. క్లాగ్ సి. ఐ. ఇ. ఐ. సి. ఎస్. గార్లను తనకు సలహా దారులుగ నియమించెను. (ఆ. ప్రె.)

మద్రాసు కార్పొరేషను

1936 వ సంవత్సరపు 10-వ ఆక్టుచే సవరింపబడిన 1919-వ సంవ మద్రాసు సిటీ మునిసిపల్ 4-వ ఆక్టు సెక్షను 98 (ఏ) (2) ప్రకారము 1937-38 సంవత్సరమునకు ఆస్తిపన్ను, విద్యాపన్ను వృత్తిపన్ను విధించుటను గురించిన

బహిరంగ ప్రకటన

ఇందుమూలమున యావన్మందికి తెలియు సరచున దేమనగా:— 1937-వ సంవత్సరము మార్చి నెల 31-వ తేదిన జరిగిన సమావేశములో మద్రాసు కార్పొరేషను కౌన్సిలువారు, 1937-వ సంవత్సరము ఏప్రిల్ 1-వ తేది లగాయతు దిగువ దాఖలా తీర్మానానుసారముగా ఆస్తిపన్ను, విద్యాపన్ను, వృత్తిపన్ను విధించుటకు నిశ్చయించిరి.

ఆక్టుయొక్క 98-వ సెక్షను ప్రకారము ఈ కౌన్సిలువారు ఆస్తిపన్ను విధించుటకు తీర్మానించుచు 1937—38 సంవత్సరమునకు దానిలో చూపిన యితర అయింములకు విధింపవలసిన పన్ను పర్సంటేజి దిగువ విధముగా నుండవలెనని నిర్ణయించుచున్నారు.

(ఏ) సాధారణ పనులకు పన్ను 8 ¾
(బిల్డింగులు, స్థలముల సాలీన విలువ మొత్తమునకు)

(బి) నీరు, మురుగుకాలువ పన్ను 4 ¼
(బిల్డింగులు, స్థలముల సాలీన విలువ మొత్తమునకు) ఇందులో 1 5/12 వంతు నీటిపనులకు వర్తించును.

(సి) దీపముల పన్ను 2 ½
(బిల్డింగులు, స్థలముల సాలీన విలువ మొత్తమునకు)

ఏదయిన బిల్డింగు యొక్కగాని, స్థలము యొక్కగాని విషయములో సాలీనా విలువ రూ 1000 లకు మించినచో 1937—38 సంవత్సరమునకు పన్ను విధింపవలసిన పర్సంటేజి దిగువ విధముగా నిర్ణయింపబడినది:—

(ఏ) సాధారణ పనులకు పన్ను 9 ¾
(బిల్డింగులు, స్థలముల సాలీన విలువ మొత్తమునకు)

(బి) నీరు, మురుగుకాలువ పన్ను 4 ¼
(బిల్డింగులు, స్థలముల సాలీన విలువ మొత్తమునకు) ఇందులో నూటికి 1 5/12 వంతు నీటి పనులకు సంబంధించినది.

(సి) దీపముల పన్ను 3
బిల్డింగులు, స్థలముల సాలీన విలువ మొత్తమునకు)

మద్రాసు యెలిమెంటరీ యెడుకేషను ఆక్టు 34-వ సెక్షను ప్రకారము 1937—38 సంవత్సరమునకు మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టు 98-వ సెక్షను అనుసరించి విధించిన ఆస్తిపన్నులో నూటికి 8 1/3 వంతు విద్యపన్ను విధించవలెనని గూడ యీ కౌన్సిలువారు తీర్మానించుచున్నారు.

1, 2, 3, 4, 5, 6 తరగతులకు గరిష్ట ప్రమాణముగాను ఆరులోని 4-వ షెడ్యూలు ననుసరించి 7, 8, 9 తరగతులకు కనిష్ట ప్రమాణమునకు నూటికి 25 వంతులు హెచ్చుగాను వృత్తిపన్ను విధించుటకు నిర్ణయించడమైనది.

Corporation of Madras. } R. SUBBAYYA, Commissioner,
Revenue Department,
1st April 1937.

వాలంటీరు శిక్షా శిబిరము

ఆర్థిక రాజకీయ పాఠశాల

మే నెల 1 వ తేదీ మొదలు 40 రోజులవరకు జరుగును

స్థలము:—కొస్తిపట్టణము, ఒంగోలు తాలూకా.

ప్రారంభకులు:—జయప్రకాశనారాయణగారు.

ఉపన్యాసకులు:—దత్ ముజుమ్‌దార్, సజ్జాద్ జహీర్, బాట్లీవాలా, డాంగే, స్వామీ సహజానంద్, దిన్‌కర్ మెహతా, ఇందులాల్ యాజ్ఞిక్, బి. పి. బెడే, యన్. జి. రంగాగార్లు మొదలైనవారు. రాగోరువారు 15 వ తారీకు లోపల ఈక్రింది అడ్రెసుకు వ్రాయవలెను.

అన్నాప్రగడ కామేశ్వరరావు,
ఆర్గనైజర్, కాంగ్రెసు ఆఫీసు, ఒంగోలు.

కోర్టు నోటీసు

నెల్లూరు డిస్ట్రిక్టు మునసపు కోర్టులో

E. P. No. 242-1932

G. OS No. 499-1919

వాదిగారు:—వెంకటగిరి మహారాజాగారు.

యెదిరీలు

ప్రతివాది:—కందాళ్ల నారాయణాచార్యుల శామ్రాత్రె (4) యస్. పద్మావమ్మ.

ఈ నెంబరున వాదిగారు పొందిన డిక్రి బాకికిగాను లేటు కందాళ్ల వెంకట రంగాచార్యుల తాలూకు వెంకటగిరి లవుక్ అరవవీధిలోని యింటిని జప్తి చేయించి యాలమకు కోరియున్నారు. యాలం వర్తులు నిర్ణయించుటకు యీ దరకాస్తు తే 3-4-1937 ది వాయిదా అయివుంటున్నది.

నెల్లూరు 31-3-37. } యం. నరసింహాచార్యులు, వాదిగారి ప్లీడరు.

శ్రీసమర్థ సంప్రదాయ భజనసభ:— మదరాసు గోవిందప్ప నాయునివీధిలో నుండు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయపు సత్రములో 1937 వ సంవత్సరము యేప్రిల్ నెల 3 వ తేది శనివారము సాయంత్రము 6 గంటలకు శ్రీమతి లిల్లిబాయి, ఆమె సోదరిచే సంగీతము కచ్చేరి జరుపబడును.

నేటి వ్రత్తిదర

బొంబాయి, ఏప్రిలు 2:—

(ప్రతి మార్కెటులో బ్రోచ్ ప్రత్తిధరలు 251-0-0 ల తో ప్రారంభమైనది. ముగింపు ధర లీ క్రింది విధముగా నున్నవి)

బ్రోచ్	ఏప్రియల్-మే (37)	250 8 0
,,	జూలై-అగస్టు	256-0-0
ఉప్రా	మే	288 0-0
,,	జులయి	289-0-0
కింగాలు	మే	204-0-0

(ఆ. ప్రె. స్పె.)

ఫోన్: 404. సెలక్టు ఏప్రిల్, 2 శుక్రవారమునుండి

భగ్నప్రేమ ఫలితముగ నొదవిన సంఘటనలు
మిమ్ములను విస్మయ సంభ్రమాబ్ధిలో ముంచును.

సంగ్‌దిల్ సమాజ్

ఇందు పాల్గొన్న నటీనటులు

సర్దార్ అఖ్‌తార్, పద్మాదేవి, నజీర్, శివదాసని అండ్ గోపి.

రాబోవు ఫిలిము

వాడియాస్ జయభరత్

ఉగాదికి క్రొత్త

"హిస్ మాస్టర్స్ వాయ్స్"

రికార్డులు!

తెలుగు: శ్రీమతి సులోచన శ్రీమతి నీలాగారి కర్ణాటక కీర్తనలు;
శ్రీయుత పి. విశ్వేశ్వరరావుగారి భజనగీతములు;
,, డి. రంగయ్యగారి భక్తిగీతములు;
,, చి. వి. రామారావుగారి మనోహర గానము;
లీడింగ్ లైట్స్ లీగ్ వారి "తెనాలి రామలింగడు" 2-వ రికార్డు
శ్రీయుత ఐ. జగన్నాథముగారి "భ్రమరగీతాలు."



వాద్యము:
మైసూరుపాలెస్ ఆర్కెస్ట్రా రంజిత్ రాయ్ పార్టీ

ఇత్యాది రికార్డులను
ఈ "హిస్ మాస్టర్స్ వాయ్స్" గ్రామఫోనునందు సహజ మాధుర్యముతో విని, మీకు వలయువానిని నేడే మా వ్యాపారులయొద్ద కొనుడు!

పోర్టబిల్ మాడల్	102
నలుపు	రూ 80/-
వర్ణము	,, 90/-
పాలిష్డు	,, 100/-

గ్రామఫోన్ కంపెని, లిమిటెడ్.
మౌంట్ రోడ్ పెరేడ్, బెంగుళూరు.

నూతనసంస్కరణముల ప్రారంభము

సార్వభౌముని సందేశము

మద్రాసు, ఏప్రిలు 1:—

రాజుగారినుండి యీ క్రింది సందేశము గవర్నరు జనరలునకు చేరినది:—

"భారతీయులును, బ్రిటీషువారును, ఒకేరీతిగ దీర్ఘాలోచనయును, కృషియును, సలిపినట్టి రాజ్యాంగ సంస్కరణములయొక్క మొదటిభాగము నేటనుండి ఆచరణలోనికివచ్చును. భారతదేశ ప్రజలయొక్క యోగక్షేమముల నెల్లప్పుడు నా మనసులో నుంచుకొనుచునే యుందునని యీ సమయమున నేను ప్రకటింపకుండ నుండజాలను. ఇప్పుడొక నూతనాధ్యాయము ప్రారంభమగుచున్నది. ఇప్పుడు భారతీయులకు లభించిన యవకాశములు వివేకముతోను, ఉదారబుద్ధితోను, వారి శాశ్వతమేలు కొరకుపయోగింపబడునని నేను మనఃపూర్వకముగా ఆశించుచున్నాను." (అ ప్రె)

గవర్నరు జనరలుకు సన్నదుపత్రము

న్యూఢిల్లీ, మార్చి 31:—

నేడు జారీ చేయబడిన ఇండియా గెజెట్టు ఎక్స్ట్రార్డినరీ 528 పుటలలో కూడ యున్నది. గవర్నరు జనరలు యొక్క అధికారముల నిచ్చు "లెటర్సు పేటెంటు" ఇండియా గవర్నరు జనరలుగను రాజప్రతినిధిగను లిన్‌లిత్‌గో ప్రభువును నియమించు కమిషను మరియు గవర్నరు జనరలుకు సన్నదుపత్రము యిందు ప్రకటింపబడినవి లెటర్సు పేటెంటు క్రింద గవర్నరు జనరలు రాజప్రతినిధిక సంస్థానములతో సంబంధములను నిర్వహించు చుండుటకును, యే న్యాయస్థానము యొక్క తీర్పులకల్లనైనను శిక్షపొందినవారి నెవరినైనను క్షమించుటకును, నావికా విమాన భూసైన్యములందు కమిషనులను గ్రాంటు చేయుటకును, అధికారమివ్వబడినది. గవర్నరు జనరలు నాలుగుసూపములకు మించకుండ శలవుపొందుటకును, సివిలు, మిలిటరీ ఉద్యోగస్థులందరును గవర్నరు జనరలుకు విధేయులుగ నుండుటకును, సంబంధనచేయబడినది

గవర్నరుజనరలుకు సన్నదు పత్రములో నిట్లు చెప్పబడినది. గవర్నరు జనరలు రాష్ట్రీయ ప్రభుత్వములయొక్క అభిప్రాయములకును తన స్వంత ప్రభుత్వముయొక్క అభిప్రాయములకును, మధ్య సంఘర్షణముదయించినపుడు, అన్నిఅభిప్రాయములను నిష్పాక్షికముగ విచారింపవలెను. ముఖ్యముగా, గవర్నరు జనరలుయొక్క ఎగ్జిక్యూటివు అధికారమునకు భంగముకలుగకుండుటకు గాను రాష్ట్రీయ గవర్నరుకు తత్తరువు చేయవలసివచ్చినపుడుగాని లేక రాష్ట్రము, కేంద్ర, శాసనసభల రెంటియొక్క అధికారములోనున్నట్టి యేదైనయొక విషయములో రాష్ట్రీయశాసనముబట్టియో లేక కేంద్రశాసనము బట్టియో నిర్ణయింపవలసివచ్చినప్పుడు నిర్ణయించిగాని, గవర్నరుజనరలు నిష్పాక్షికముగ విచారింపవలెను. ఇండియా చట్టమునకు అనుబంధింపబడిన కన్వెంటు లెజిస్లేటివు లిస్టు యొక్క రెండవభాగములో చెప్పబడినయొక విషయమునకు సంబంధించినయొక చట్టమును ఒక రాష్ట్రములో అమలులోపెట్టుటగూర్చి ఆయా రాష్ట్రమునకు తత్తరువు చేయుటకు గవర్నరు జనరలున కధికారమిచ్చుటకు సూచించెడి యొకబిల్లుగాని లేక సవరణగాని భారతశాసనసభలో ప్రవేశపెట్టబడుటకు గవర్నరు జనరలు అనుమతియిచ్చుటకు ముందుగా, అట్టిచట్టము విషయమున రాష్ట్రీయాదాయములనుండి ఖర్చు భరించుటకు సూచనపైని విచారింపవలెను. ఏదైననొక రాష్ట్రీయచట్టము కేంద్రశాసనసభ యొక్క చట్టమునకు విరుద్ధమగు సూచనలతో కూడిన కారణమున గవర్నరు జనరలుయొక్క విచారణకొరకు నిలిపియుంచబడినపుడు, గవర్నరు జనరలు రాష్ట్రీయ శాసనసభయొక్క సూచనలను పూర్తిగ విచారించి, అట్టి చట్టము వలన అన్నిరాష్ట్రములకు సామాన్యముగ వర్తించు విధానమునకు భంగము కలుగకుండ చూడవలెను. గవర్నరు జనరలు తన విచారణకొరకు బిల్లులను నిలిపియుండుటకు తన సాధారణాధికారములకు భంగము లేకుండ, యీ దిగువ చెప్పబడినట్టి బిల్లుల విషయమున తన యనుమతి నివ్వకుండ, రాజుగారి విచారణకొరకు నిలిపియుండవలెను:— (ఏ) బ్రిటీషుఇండియాకంతకు వర్తించునట్టి పార్లమెంటు చట్టమునకు విరుద్ధముగనున్నట్టి బిల్లు, (బి) ఏ రాష్ట్రముయొక్క హైకోర్టు అధికారమునకైనను భంగము కలిగించునట్టి బిల్లు, (సి) ఇండియాచట్టముయొక్క 299 సెక్షను లేక 5 వ భాగము "8 వ అధ్యాయమునకు విరుద్ధముగ నున్నదో లేదో సందేహముగనున్నట్టి బిల్లు, (డి) పెర్మనెంటు సెటిల్మెంటు విధానమును మార్చునట్టి బిలు.

హైదరాబాదు నైజాముతో కుదర్చబడిన సమాధానము ననుసరించి, గవర్నరు జనరలు మధ్యరాష్ట్రములు, బీరారు, శాసనసభయొక్క యే దైనబిల్లునకు అనుమతియిచ్చునప్పుడు, అట్టిబిల్లు బీరారుకు వర్తించుటకు సార్వభౌమునకు నైజాముకు మధ్య కుదిరిన సమాధానము ననుసరించి తనఅనుమతి యివ్వబడినటుల ప్రకటింపవలెను.

మరియు సాధారణముగా గవర్నరు జనరలు పరిపాలనము బాగుగసాగించుటకును, అన్నితరగతుల ప్రజలయొక్క ఆర్థిక, సాంఘిక, నైతిక, అభివృద్ధిని పెంపొందించుటకును, అన్నితరగతుల జాతుల, ప్రజలయందు అన్యోన్యసహకారమును, అన్యోన్యమతి సహనమును, పెంపొందించుటకును తన శక్తికొలది ప్రయత్నింపవలెను. మరియు శాసనములు గావించుటయందుగాని, పరిపాలనము సాగించుటయందుగాని, గవర్నరు జనరలు చట్టముక్రింద తనకివ్వబడిన అధికారముల నుపయోగించుటలో, యీ సన్నదుపత్రముబట్టి విచారింపవలెను. తుట్టతుదకు భారతదేశము సామ్రాజ్యములోపున డొమినియనులలో అగ్రస్థానము నందుకొనునటులభారతదేశమునకు ఇంగ్లండుకు మధ్య సహకారమును పెంపొందించుటకు గవర్నరు జనరలు తన యందుంచబడిన అధికారము నుపయోగింపవలెను.

హైకోర్టు జడ్జీలు

ఇండియా గవర్నమెంటు ఆర్డరులో హైకోర్టు జడ్జీల సభ్యులు యీ క్రింది విధముగ నిర్ణయింపబడినవి:—

మదరాసు 15, బొంబాయి 13, కలకత్తా 19 అలహాబాదు 12, లాహోరు 15, పాట్నా 11, నాగపూరు 7, అయోధ్య 5, సింధు జుడీషియలు కమిషనరు కోర్టు 5, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రము 2. అసిస్టెంటు జుడీషియలు కమిషనర్లు జడ్జీల యొక్క వేతనములు యీ క్రింది విధముగ నిర్ణయింపబడినవి:—

(సంవత్సర వేతనములు) కలకత్తా చీఫ్ జడ్జి రూ 72,000 మద్రాసు బొంబాయి, అలహాబాదు పాట్నా, లాహోరు చీఫ్ జడ్జిలు 60,000 నాగపూరు చీఫ్ జడ్జి 50,000 కలకత్తా మద్రాసు బొంబాయి అలహాబాదు, పాట్నా, లాహోరు జడ్జిలు అయోధ్య చీఫ్ కోర్టు యొక్క చీఫ్ జడ్జి రూ. 42000 అయోధ్య చీఫ్ కోర్టు జడ్జీలు సింధు జుడీషియలు కమిషనర్లు రూ 42,000 నాగపూరు హైకోర్టు జడ్జీలు రూ 40,000 పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్ర జుడీషియలు కమిషనరు రూ 39,000, సింధు, పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రముల అసిస్టెంటు జుడీషియలు కమిషనర్లు, రూ 36,000. (అ ప్రె)

ఇండియా గెజెట్టు ఎక్స్ట్రార్డినరీ

ఈక్రింది ప్రకటనలలో కూడియున్నది. (1) గవర్నరు జనరలు అధికారమిచ్చు లెటర్సు పేటెంటు (2) గవర్నరు జనరలును రాజప్రతినిధిగ నియమించు కమిషను, (3) గవర్నరు జనరలుకుసన్నదు పత్రము (4) ఇండియా బర్మా (బర్మాద్రవ్యము సద్దుబాట్లు) ఆర్డరు (5) ఇండియా గవర్నమెంటు (హైకోర్టుజడ్జీలు) ఆర్డరు, (6) ఇండియా బర్మా (తాత్కాలిక నిబంధనలు) ఆర్డరు, (7) ఇండియా గవర్నమెంటు (పార్లమెంటుచట్టములు) ఆర్డరు, (8) ఇండియా గవర్నమెంటు భారతదేశచట్టములు ఆర్డరు, (9) బర్మా గవర్నమెంటు (ఆర్థికనిబంధనలు) ఆర్డరు, (10) ఇండియా బర్మా (వర్తక నిబంధన) ఆర్డరు, (11) బర్మా గవర్నమెంటు (ఇమిగ్రేషను) ఆర్డరు, (12) ఇండియా, బర్మా, ఏడెను (తాత్కాలిక పన్నునిబంధనలు) ఆర్డరు (13) కొందరు ఉద్యోగస్థులకు గౌరవనీయులు అనుబిరుదుగూర్చి ఉత్తరువు, (14) ఇండియా బర్మా (తాత్కాలికనిబంధనలు) ఆర్డరు క్రిందగాష్ట్రములచే నిర్వహింపబడవలసిన ఏజన్సీ విధులుగూర్చి ఉత్తరువు. (16) సెక్షను 172 (1) (ఏ) క్రింద భూములను భవనములకు ప్రత్యేకించుటగూర్చి సర్టిఫికట్ల (17) రాజప్రతినిధి అధికారమిచ్చు లెటర్సు పేటెంటు (18) ఇండియా (విదేశఅధికారము) (19) రాజప్రతినిధి అధికారముగూర్చియును ఇండియా (విదేశఅధికారము) ఆర్డరు క్రిందకు యితర ఉత్తరవులు (20) రాజప్రతినిధి క్రిందియుద్యోగస్థులకు సంబంధించిన మరతులు (21) పంజాబు అల్లి సరిహద్దు రాష్ట్రము గవర్నరులు కొండ ప్రాంతముల విషయ నిర్వహింప వలసిన యెజన్సీ విధులు (22) బెలూచిస్థాను చీఫ్‌కమిషనరు నిర్వహింపవలసిన యేజన్సీనిధులు, (23) బెంగులూరు సివిలు మిలిటరీ స్టేషనుకు చట్టములు వర్తించుటగూర్చి ఆర్డరు (24) గ్వాలియరు రెసిడెన్సికి చట్టములు కర్మించుటగూర్చి ఆర్డరు. (26) బెలూచిస్థానుగార్. యితర చాఫ్ కమిషనర్ల యొక్క యేజన్సీ విధులు (26) మిలిటరీలోనగూర్చి ఉత్తరువు (27) ఇండియా హైకమిషనర్ల అగ్రికాధికారములు, వేతనములు, విధులు (28) స్టేట్ కౌన్సిలు, లెజిస్లేటివుఅసెంబ్లీ: యెన్నిక నిబంధనల సవరణ (20) సర్. చి. ఎల్. మిత్రగారిని అడ్వొకేటుజనరలుగ నియమించు ఉత్తరువు (30) ఫెడరలు పబ్లికు సెర్వీసు కమిషను (ఉద్యోగమరతులు) (32) ఫెడరలు పబ్లికు సెర్వీసు కమిషను (గవర్నరు జనరలుయొక్క పలహాలు) (32) ఆడిట్టు అకౌంటు నిబంధనలు (33) సార్వభౌముని సందేశము.

(అ. స్పెషలు)-

మద్రాసు పబ్లికు ప్రాసిక్యూటరు

శ్రీ. వి యల్. ఎతిరాజ్‌గారు నియమింపబడుట

మదరాసు, ఏప్రిలు 2:—

శ్రీ. వి. యల్. ఎతిరాజ్‌గారు మద్రాసు హైకోర్టు అడ్వకేటు మద్రాసు పబ్లికు ప్రాసిక్యూటరుగ పైఉద్యోగము నుండి విరమించిన వ్యాసుగారికి బదులుగా నియమింపబడిరి.

ఉద్యోగవార్తలు

మదరాసు, ఏప్రిలు 2:—

లెఫ్ కర్ణ యం. క్యూక్ సాంకు ఐ. యం. యస్, గారి సెలవునుండిరాగానే మెడికలుకాలేజియందు సర్జరీ ప్రొఫెసరుగానుండ నియమింపబడిరి-

యస్. జె. కృష్ణస్వామి ఐ. సి. యస్. సబ్ కలెక్టరు హోసూరు డివిజను మూడవపార్టీ అడిషనలు స్పెషలు సెటిల్మెంటు ఆఫీసరు కడప కర్నూలు, చెంగల్పట్టు, విశాఖపట్టణం జిల్లాల కలెక్టరులకు అసిస్టెంటుగానుండ నియమింపబడిరి.

స్థానికవార్తలు

చెన్నపురియందు

దీపాలు వెలిగించువేళ

రేపు 3 వ తేదీ సాయం. 6-51 గం.
4 వ తేదీ సాయం. 6-51 గం.

మద్రాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 3 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు శ్రీ పుదుకోటు పి. వి. సుబ్రహ్మణ్యగారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

2 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మగారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

చెన్నరాష్ట్రీయ సంక్షిప్తలేఖకుల సంఘము

పై సంఘ సభ్యులందరు రేపు ఉదయము మదరాసునుండి బెడలుచున్నారు. dillbill యక్కా గోపాలస్వామి అయ్యంగారుకు వీడ్కోలు సభకును చెన్నపురికి రేపు రానుండు శ్రీ జయపూరు మహారాజాగారికి స్వాగత మొసంగుటకును సెంట్రలు స్టేషనుకు విచ్చేయవలెనని సంఘ కార్యదర్శి కోరుచున్నాడు. శ్రీ గోపాలస్వామి అయ్యంగారు రేపు ఉద 7-45 గం. గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసులో జమ్మూకు (కాశ్మీరము) వెడలెదరు. శ్రీ జయపూరు మహారాజాగారు వాష్తేలేయనుండి కలకత్తామెయిలులో ఉద 8-5 గం. చెన్నపురికి రాగలరు.

రాకపోకలు

మదరాసు, ఏప్రిలు 2:—

పంచదార విషయమునకు గాను ఏర్పరుపబడిన టారిఫ్‌బోర్డు అధ్యక్షుడుగా నియమింపబడి పర్ జాఫ్రెబ్రాకెనుగారు నిన్న ఉదయము బెలూరుకు వెళ్లిరి.

యఫ్. హెచ్. సెస్నెక్ ఐ. సి. యస్., లెఫ్ కర్ణ ఆర్. ఇ. రైటు ఐ. యం. యస్. సర్ విలియం బియర్డు సెలీగార్లు మొన్న రాత్రి ఎర్నాకుళము మీదుగా ఇంగ్లాండుకు వెళ్లిరి.

మేజరు యస్. యం. జీస్సుగారు నిన్న ఉదయమున బొంబాయికి వెళ్లిరి.

డాక్టరు ఆర్. యం. పలటుగారు నిన్న రాత్రి క్యాలికట్టుకు వెళ్లిరి.

పి. ఏ. మోయరుహెడ్‌గారు యస్. ఐ. రైల్వే ఏజెంటు నేడు ఉదయమున చెన్నపురికి వచ్చిరి.

చెన్నరాజధాని కళాశాల ప్రిన్సిపాలు హెచ్. సి. పాప్వర్తుగారు సెలవుమీద తన పత్నితో నేడు ఉదయమున బొంబాయిమీదుగా ఇంగ్లాండుకు వెళ్లిరి.

దివాన్ బహదూర్ టి. రాఘవయ్యగారు నేడు ఉదయమున డిల్లీకి వెళ్లిరి.

శ్రీ ఏ. వి. భానోజిరావుగారు నిన్న రాత్రి వాల్తేరుకు వెళ్లిరి.

కల్లుగీతవారల సమ్మె

144 సెక్షను నోటీసు

మద్రాసు కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి, బి. శ్రీనివాసరావుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

మీటింగు సమావేశ ప్రచురా దనియు, ఊరేగింపులు జరుపరాదనియు, 144 సెక్షన్ క్రింద నోటీసులు నాపైనను, కామ్రేడ్స్ పి.జీవానందం, పి. ఎలాంగో, పి. మాణిక్యం, ఆర్. సుబ్రహ్మణ్యం, డి. వి. నాథన్, రాజవడివేలు పైన మద్రాసు పోలీసుకమిషనర్ జారీచేసిరి. ఇది కల్లుగీత పనివారల సమ్మెకు సంబంధించినది.

నెలదినములనుండి ప్రారంభించిన సమ్మెకు సంబంధించిన కార్మికులందరు, శాంతియుతముగా మీటింగులు, ఊరేగింపులు జరుపుచున్న విషయము ప్రజలందరికీ తెలిసినదే. పైగా పోలీసులే తీవ్రతకు దిగి, 60 మందిని అరెస్టుచేసిరి. ఒకవారమునుండి కార్మికులు ఆసేకులు సమ్మెలో పాల్గొనిరి.

ఈసమ్మెలు ఏపక్షమువైపునగాని యుండవని హామీ ఇచ్చిన పోలీసుకమిషనర్ ఈచర్యవలన, శాంతియుతముగా నడుచుచున్న సమ్మెదారులకు విరుద్ధముగా, కంట్రాక్టుదారులకు ప్రభుత్వపక్షముగా సహాయము చేయుచున్నాడు. కేవలకంట్రాక్టర్లు, చెట్లను క్రొత్తగా, నంబర్లువేసే, ఈమధ్యయమున ఈ ఆర్డరువచ్చుట గమనింపదగినది. సమ్మెదారుల న్యాయమైన పోరాటములో, సానుభూతిచూపుచున్నవారి సహాయము ఈ ఆర్డరువలన పోవుచున్నది. యూనియన్ యొక్క, అధ్యక్షు, కార్యదర్శులు, ఇతరపదవులలోనున్నవారును, జైళ్లలోనుండగా ఇటి ఆర్డర్ కంట్రాక్టరులకు, సమ్మెను నాశనము చేయుటకు ఉపయోగపడునని గుర్తించెదరుగాక.

బర్మాగవర్నరుకు క్రొత్తబిరుదు

లండన్, మార్చి 31:—

ఇండియానుండి బర్మానువిడదీయునవసరమున బర్మాగవర్నరును సంఆర్చిచర్డు క్రొక్రెట్‌గారిపై సైట్‌గ్రాండ్ కాంగ్రెసు ఆర్డరు ఆఫ్ సెంటుమైకేల్ అండ్ సెంట్ జార్జి అనుబిరుదును సార్వభౌముడు యిచ్చినాడు. (రూటరు)

చెన్నపురి కార్పొరేషను

ఆదాయవ్యయపట్టిక ఆమోదింపబడుట

మదరాసు, ఏప్రిలు 2:—

చెన్నపురి కార్పొరేషనువారు, 1937-38వ సం॥పు ఆదాయ వ్యయపట్టికను చర్చించుటకుగాను, బుధవారము సాయంత్రము 4 గంటలకు సమావేశమై, రాత్రి 10½ గంటలవరకును కూర్చొని సాధారణాదాయవ్యయ పట్టికను, విద్యాశాఖా దాయవ్యయపట్టికనుగూడ చర్చించి కొన్ని సవరణలతో ఆమోదించిరి.

మోటారు వెహికిల్సు లైసెన్సు ఫీజుల విషయము చర్చకు దీసికొనబడెను. టీడీఫ్యాక్టరీలకు రు 5 లకు హెచ్చింపబడెను. బండ్లునిలుచు ప్రదేశములకు ఫీజు రు 25 లకు తగ్గింపబడెను.

ఎగ్మూరులో ఒక వైద్యశాల నేర్పరచుటకుగాను ఖర్చు మొత్తమును రు 4 వేలు హెచ్చింపవలెనని రాజగోపాలన్ గారు ప్రతిపాదింపగా, ఆవిషయము ఆరోగ్యస్థాయిసంఘమువారలో చర్చింపవలెనని సభవారు నిర్ణయించిరి.

సుఖరోగములచే బాధపడు శిశువులనుగురించియు పల్లలనుగురించియు జనాభా లెక్కల తయారు చేయుటకుగాను పద్దరువైద్యోద్యోగుల నియమింపవలెనని డాక్టరు మత్తులక్ష్మిగారు ప్రతిపాదించుచు, చాలమంది శిశువ్యాధులచే బాధపడుచుండిరనియు, వారికి వైద్యసహాయ మొనర్చి ఆరోగ్యమును కాపాడుటకు గాను కార్పొరేషనువారు ముందుగా నీపనినిప్రారంభించుట అవసరమనియు పల్కిరి. ఈవిషయమునుగూడ ఆరోగ్యస్థాయిసంఘమువారు పరిశీలింప నివేదిక నంపవలెనని తీర్మానింపబడెను. పెరంబూరులో మరియొక వైద్యశాల నేర్పరుపవలెనని హెచ్. ఎం. జగన్నాథంగారు ప్రతిపాదింపగా, ఆసూచన గూడ స్థాయిసంఘమువారి పరిశీలనకు పంపబడెను.

సుఖవ్యాధులచే బాధపడువారికి చికిత్సచేయుటకుగాను ఏర్పాటు లొనర్చుటకుగాను రు 8000 లను ప్రత్యేకింపవలెనని ఎన్. రాజగోపాలన్ గారు ప్రతిపాదింపగా ఆమోదింపబడెను.

స్త్రీ విద్యా ప్రచారముకొరకు, మహిళా భారతిసంఘమునకు విరాళ మొసగుటకు గాను, రు 500 లు ప్రత్యేకింపవలెనని ఎం. భక్తవత్సలం గారు ప్రతిపాదింపగా ఆమోదింపబడెను.

వ్యభిచారవృత్తిలోపడియున్న అనాథలను రక్షించుటకుగాను మదరాసు విజిలెన్సు అసోసియేషనువారు ఏర్పరచిన శరణాలయమునకు, విరాళ మొసగుటకుగాను, రు 500 లు ప్రత్యేకింపవలెనని యం. భక్తవత్సలం గారు ప్రతిపాదించిరి.

శ్రీమతి మత్తులక్ష్మమ్మగారు ప్రతిపాదనను బలపరచుచు ఇట్టి శరణాలయముల ప్రోత్సహించుట అవసరమని నుడివిరి.

ప్రతిపాదన ఆమోదింపబడెను.

పాకీబండ్లపై రబ్బరుటైరులు వేయించుటకు తీర్మానపట్టికలో రు 500 లు ప్రత్యేకింపబడెను. దానిని రద్దుచేయవలెనని వరదాచారిగారు ప్రతిపాదించిరి. కాని రబ్బరుటైరుల నుపయోగించుట లాభకరమని పల్వురుసభ్యులు దెలిపినపిమ్మట, ప్రతిపాదకుడు తన సవరణ నుపసంహరించుకొనెను.

సంతానక్షేధదద్దతుల గురించి సలహా యొసగుటకుగాను ఒకచికిత్సాలయము నేర్పరచుటకు గాను 2 వేల రూపాయలను ప్రత్యేకింపవలసినదని యన్. రాజగోపాలన్ గారు ప్రతిపాదించిరి.

డా॥ శ్రీమతి మత్తులక్ష్మమ్మగారు ప్రతిపాదన నెదుర్చుచు, ప్రజలకు బ్రహ్మచర్యము, నిగ్రహనియమములను ప్రోత్సహింపవలెను గాని, నిరోధసాధనములనుపయోగించు సంతానోత్పత్తిలేకుండ చేసుకొను పద్ధతుల ప్రోత్సహింపరాదని తీవ్రముగ ప్రతిఘటించిరి.

గడ్డెరంగయ్యనాయుడుగారు సంతానక్షేధ ప్రయత్నము లీ దేశమున కేవలము అనవసరమని ఆక్షేపించిరి.

ప్రతిపాదనను వోటునకుపెట్టగా వీగిపోయెను.

తోటకూలీలకు రోజు 1కి 0-5-6 చొప్పునను లేక నెల 1కి రు 10 లకును తక్కువకాకుండ కూలి కొనగవలెనని సూచించుచు, అందుకుగాను రు 2000 లను ప్రత్యేకింపవలెనని ఎ. రాజగోపాలుగారు ప్రతిపాదింపగా, ఈ విషయమై కమిషనరుయొక్కయు, స్థాయిసంఘముయొక్కయు అభిప్రాయమును గనుగొనవలెనని తీర్మానింపబడెను.

పేదల శరణాలయమునకు ప్రత్యేకింపబడిన మొత్తమును మరి రు 5 వేలకు హెచ్చింపవలెనని డా॥ మత్తులక్ష్మమ్మగారు ప్రతిపాదించుచు, చికలాంసులను, దుర్బలులను ఆసుబిచ్చగాండ్రనందరను శరణాలయమున చేర్చి వారిని పోషించుట పురపాలకసంఘమువారి కర్తవ్యమని తెల్పిరి. వీధులం దిచ్చట చూచినను బిచ్చగాండ్ర సంఖ్య హెచ్చిపోవుచున్నదని తెలిపి, ఇది భారతీయులకు చాల అవమానకరమని నిరసించిరి.

శ్రీమతి ఆదంట రుక్మిణమ్మగారుగూడ సవరణను బలపరచిరి.

సవరణ సభవారిచే ఆమోదింపబడెను.

కొన్నిడివిజనులలో ఉచిత మతనాలయముల నేర్పరుచుటకు కే. సుబ్రహ్మణ్యయ్యరుగారొక తీర్మానము నుపపాదించిరి. ఈవిషయము స్థాయిసంఘమువారు పరిశీలింపవలెనని తీర్మానింపబడెను.

నీటిసౌకర్యములు వానికి మరమ్మతులు అనుశిర్షికక్రిందనూచింపబడిన వ్యయమును రు 56 వేల నుండి 70 వేలకు హెచ్చింపవలెనని వరదాచారిగారు ప్రతిపాదింపగా ఆమోదింపబడెను.

పంపింగుస్టేషను ఇంజినుడ్రైవరులకు హెచ్చు జీతముల క్రొత్తయేర్పాటు నమలుజరుపరాదని ఎన్. రాజగోపాలన్ గారు ప్రతిపాదించిరి.

రాజగోపాలనుగారి ప్రతిపాదననుగురించి మాటలాడుచు, తా నిట్టిప్రతిపాదనను దెచ్చుచున్న విషయము దెలిసి, కొందరు ఇంజనుడ్రైవర్లు తన యింటికివచ్చి గలభాచేసి బెదరించిరనిదెలిపి, ఇట్టి దుండగ ప్రవర్తన ఉద్యోగవినయవిధేతలకు భంగకరమని ఆక్షేపించిరి.

కె. భాష్యంగారు ప్రసంగించుచు, ప్రతిపాదకుడు, పంపింగు స్టేషను ఇంజను డ్రైవరులపై గావించిన ఆక్షేపణ చాల తీవ్రమైనదనియు, కమిషనరుగారి విషయమై వెంటనే విచారణ జరిపి చర్యతీసుకొనవలెననియు పల్కిరి.

తుదకు సవరణ ఉపసంహరించుకొనబడెను.

అంటువ్యాధుల వైద్యశాలలో అత్యవసరముగ కావలసిన కొన్ని సౌకర్యములకును మరమ్మతులకును మరికొంత మొత్తమును ప్రత్యేకింపవలెనని శ్రీమతి మత్తు లక్ష్మమ్మగారు ప్రతిపాదించగా, ఆవిషయము గురించి ఆరోగ్యస్థాయిసంఘము వారు పరిశీలింపవలెనని తీర్మానింపబడెను.

డాక్టరు మత్తులక్ష్మి రెడ్డిగారు "కాపిటలు పనుల" శీర్షికక్రింద వ్యయమును హెచ్చింపవలెనని ప్రతిపాదించుచు నగరమునందలి దృఢకాయులను బిచ్చగాండ్రకు పని కల్పించుటకును, వారికి జీవనాధారముల కల్పించుటకును, వ్యవసాయమున వారిని ప్రవేశపెట్టుటకుగాను ప్రభుత్వమువారి యొద్దనుండి అవసరమగు మొత్తములకు ఋణము చేయవలెనని కోరిరి.

భాష్యము గారు ప్రతిపాదనను వాయిదా వేయవలెనని దెలుపుచు, నిర్ణీతమగు కార్యవిధానమును సూచించినగాని ఈ విషయమై సంపూర్ణముగ నాలోచించుట సాధ్యముగాదనిరి. ప్రతిపాదన ఉపసంహరించుకొనబడెను.

బందరు రామనాయక్ వీధియందు, పేదలకు నివాస గృహములు నిర్మించుటకుగాను రు 40 వేలను ఋణముచేసి వెచ్చింపవలెనని జి. రాజమన్నారుగారు ప్రతిపాదింపగా ఆమోదింపబడెను.

ఓటేరు వంతెనను వెడల్పు చేయుటకు రు 10 వేలను ప్రత్యేకింపవలెనని కోదండరాము మొదలియారుగారు ప్రతిపాదింపగా ఆమోదింపబడెను.

"నీటి సరఫరా" అను శీర్షిక క్రింద ప్రత్యేకింపబడిన రు 1 లక్ష వ్యయమును తగ్గించవలెనని ఎన్. ఎస్. వరదాచారిగారు ప్రతిపాదించును, నగరమునందిపుడన్నిప్రాంతములకును మంచి నీటి సరఫరా సంతృప్తికరముగ లేదని ఆక్షేపించుచు, ఇటీవల కొంతకాలమునకు పూర్వమువలె నిపుడు నీటిని వడపోయుటకు ఇసుకతిన్నెలమీదుగా నీటిని ప్రవహింపవేయు పద్ధతి నవలంబింపవలెనని పల్కిరి.

కమిషనరు నివర్తులకు సమాధాన మొసగుచు, నీటి సరఫరా విషయమున ప్రజలలో కొంత అసంతృప్తి వ్యాపించియున్న విషయము నిజమేననిరి.

సవరణ ఉపసంహరించుకొనబడెను.

పిమ్ముట, కార్పొరేషను ఆదాయముకొరకు సూచింపబడిన పన్నులరేటులగురించి చర్చ జరిగెను. ఎక్కువ చర్చ లేకయే పన్నుల రేటులు ఆమోదింపబడెను. అంతటితో సాధారణాదాయవ్యయపట్టిక ఆమోదింపబడెను.

శ్రీ విశిష్టాద్వైత మతప్రచారక సభ, కోరుకొండ

1933 సం॥ప స్థాపింప బడిన శ్రీవిశిష్టాద్వైత మత ప్రచారక సభ యొక్క అయిదవ వార్షికోత్సవము కోరుకొండలో శ్రీరంగనాథ స్వామి వారి యాలయమున దేవాలయ ధర్మకర్తలగు శ్రీమాన్ శ్రీపరాశరభట్టర్ శ్రీసుదర్శన భట్టరస్యోవార్లంగారి యధ్యక్షత క్రింద సమావేశమై 6 సమాలు ది. 22-3-36 తేదీనుండి ది. 27-3-37వ తేదీ వరకు జయప్రదముగా జరిగినది.

గు॥ తి॥ వరదాచార్యులుగారు హిందూదేశమున మతములు ఏయేకాలములచేత నెట్లెట్లు పరిణామమును బొందెనో తమయు పన్యాసమున దెల్పిరి.

వరంగల్లునుండి ఏతెంచిన శ్రీమాన్ కోయిల్ కందాడై రంగాచార్యులుగారి పాదుకాపట్టాభిషేకము విభీషణ శరణాగతియను ద్రావిడ వేదపాశురములతోనిండి పృతి, పృతిలోపాసములతో నిండి అమృత ప్రవాహమై గంటలకొలదిని శ్రోతలను ఆనందసముద్రములో ముంచి నిశ్చేష్టులను గావించినది.

చి॥ తెలికిచర్ల కందాళ వెంకట చూడమ్మయను పది సంవత్సరములదాటని బాలిక నారాయణ పరత్వము నుపన్యసించుచు భగవద్గీత నుండియు శ్రీకృష్ణ కర్ణామృతమునుండియు భాగవతాది పురాణముల నుండియు శ్లోకములచే దృష్టాంతములను జూపుచు ప్రేక్షకుల కమితానందమును సమకూర్చి వారివలన స్తోత్రములకును, బహుమతులకును పాత్రమైనది. ఆబాలిక కొసంగబడిన ద్రవ్యరూపక బహుమానమును ఈమతప్రచారక సభకు సమర్పించి తన విశాల హృదయత్వమును గూడ ప్రకటించినది. సభ ముగిసిన తరువాత సర్వాపురము వాస్తవ్యులను శ్రీమాన్ తె॥ కం॥ రంగాచార్యులుగారు వారి తనూరులగు వెంకటకృష్ణమా చార్యులుగారును పిడేలు, వీణలతో గానామృతమును వర్షించి సభికుల నానందపరచిరి. (జి. వి.)

మంత్రిత్వ నిరాకరణము

ఆంగ్లపత్రికాభిప్రాయములు

మార్నింగుపోస్టు బెదరింపు

లండన్, ఏప్రిల్ 1:—

మార్నింగ్ పోస్టు పత్రిక సంపాదకీయ వ్యాసము వ్రాయుచు గవర్నరుల ప్రత్యేకాధికారముల ప్రభుత్వరక్షణమునకు అర్హమైయున్న కొందరి క్షేమములను, మైనారిటీల క్షేమమును కనిపెట్టియుండుటకు ఉద్దేశింపబడియుండెనని వ్రాయుచున్నది. ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగియుల యొక్కయు, వారి ఆశ్రితులయొక్కయు క్షేమమును కనిపెట్టియుండుట ఈబాధ్యతలలో నొకటి. గవర్నరులకును, గవర్నరు-జనరలుకును గల ఈ బాధ్యతకు భంగము కలిగించి సివిల్ ఉద్యోగియులజీతములను, అలవెన్సులను తగ్గించుటకు కాంగ్రెస్ కార్యక్రమ ముద్దేశించుచున్నదని పత్రిక వ్రాయుచున్నది. భారత దేశమునందలి బ్రిటిష్‌వారిపై కాంగ్రెస్ వేయు అస్త్రములలో ఐ. సి. ఎస్. ఉద్యోగియులపై వేయుఅస్త్రము మొదటిదిగా నున్నదిని పత్రిక వ్రాయుచున్నది. యీ అస్త్రము వేయుటకు ఉపక్రమణికగా ప్రత్యేకాధికారముల నూడ్చిపెట్టుటకు కాంగ్రెసు తలపెట్టుచున్నది. ప్రత్యేకాధికారములను తుడిచిపెట్ట దలచువారు రాజభక్తికలిగినవారైనచో నట్లు చేయుట దుర్ఘటము.

మైనారిటీ ప్రభుత్వముల విషయమై ప్రస్తావించుచు శాసన సభలకు నిర్ణయింప బడిన కాలమంతయు అధికారము వహింపజాలని యిట్టి ప్రభుత్వముల ద్వారా సామ్రాజ్య ప్రభుత్వము జరుగజాలదని పత్రిక వ్రాయుచున్నది. బ్రిటిష్ ప్రభుత్వము తమ మిత్రులను భారత దేశములో తమ రాజ్యమును కాపాడుకొన వలసినచో కాంగ్రెసుకు ఈ క్రింది ప్రత్యుత్తరమును యివ్వవలెనని కోరుచున్నది. శాసన మనకు విధేయులై నూరు పరిపాలింప సంసిద్ధులయి లేనిచో పూర్వము మేము నిర్వహించుచుండిన పరిపాలనమును మేము తిరిగి స్వీకరించెదము".

డెయిలీ హెరాల్డుపత్రిక

గవర్నరుల రిజర్వు పవర్లు ఇండియా శాసనములో జోకరువలె నున్నవనియు, నిజమైన అధికారబాధ్యతను ప్రజలకు సంక్రమింపకుండ చేయుటకవి యుద్దేశింపబడుచున్నవనియు ప్రజలలో గల అనుమానమును తొలగించుట కేదైన చేయవలెనని డెయిలీ హెరాల్డుపత్రిక వ్రాయుచున్నది.

డెయిలీటెలిగ్రాఫ్

రాజ్యాంగ విధానప్రారంభముననే దానిని భగ్నము చేసినచో ముందు యేర్పరుపదలచుచున్న ఫెడరలుస్కీము అమలుపరుప వీలులేదని కాంగ్రెసువారు ఉద్దేశించి రనుటని స్పష్టమని డెయిలీ టెలిగ్రాఫు పత్రిక వ్రాయుచున్నది. కాంగ్రెస్ వారి ఉద్దేశ్యము సఫలము కాలేదని పత్రిక వ్రాయుచున్నది. శాసన సభలచే నెన్నుకొన బడిన మంత్రులకు పరిపాలనము సంక్రమింపక పోయినను భారతీయులకే అధిహస్తగత మయ్యెనని పత్రిక యనుచున్నది. అధికారము భారతీయులక్రిందనే యున్నది గదాయని భారతీయులు సంతసింతురని పత్రిక అభిప్రాయము. మంత్రిత్వములను గోల్పోయి, 6 నెలలలో మరల వచ్చు ఎన్నికలలో పోటీ చేయవలసిన కాంగ్రెసు హరు ఈ విషయమును మరచిపోగూడదు. స్థితిగతులను విచారించుటకు వర్కింగు కమిటీ సమావేశమైనప్పుడు తాము కోరిన రీతిని రాజ్యాంగ విధానమును సవరింపదలచు కాంగ్రెసు వాదులును రాజ్యాంగవిధానమును భగ్నము చేయదలచు అతివాదులును చేతులు దొడించి రాజ్యాంగవిధానమును అమలుచేయుటకు సిద్ధపడుదురని పత్రిక వ్రాయుచున్నది. (రూటరు.)

లక్ష్మి ముందుకు నడచుచున్నది.

స్థాపకులు:

కీ॥ శే॥ లాలా లజపతిరాయి, పండిత మోతీలాల్ నెహ్రూ

డిక్లేరు చేసిన బోనసు

సాలుకు రు 1000 కు యావజ్జీవిత భీమా పాలిసీలు రు 20/-

యెండోమెంటు . . . రు 16/-

ఇది మీ స్వంత కంపెనీ. మానవసేవయే మా సాంకేతికము

లక్ష్మి యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

లాహోరు

మద్రాసు బ్రాంచి: 334 తంబుచెట్టివీధి, మదరాసు.

విడుదలకు సిద్ధముగానున్నది

వేమూరి గగ్గయ్య, రామకృష్ణశాస్త్రి

మాష్టర్ సూర్యనారాయణ

రామతిలకం, కృష్ణవేణి

మొదలుగాగల

సుప్రసిద్ధ నటీనటులు పాల్గొన్న

మోహినీ-రుక్మాంగద

(ఏకాదశీ మహాత్మ్యం)

నిర్మాతలు: నేషనల్ మూవీటోన్.

దర్శకులు: చిత్రపు నరసింహారావు.

కవి: తాపీ ధర్మారావు, B. A

వివరములకు:—

నేషనల్ మూవీటోన్ కంపెనీ, లిమిటెడ్.

స్టూడియోస్ 71, పూనమల్లి హైరోడ్, కీల్‌పాక్, మదరాస్.

కార్యస్థానము 55, ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాస్.

ఆర్థికముగ నష్టము లేదనుట

రాజ్యాంగ కష్టస్థితివలన రాజకీయములలో నష్టము కలిగినను ఆర్థికముగా భయపడవలసిన కారణ మేమియు లేదని పైనాన్షల్ న్యూస్‌పత్రిక వ్రాయుచున్నది. రాజ్యాంగనిర్మాణమును అమలు చేయుటలో నేర్పడిన విషమస్థితి అత్యంతశోచనీయమే యైనను భారతదేశము యొక్క ఉన్నతి నెట్టుబడి ప్రతిపత్తికి భంగ మేమియు కలుగజాలదని పత్రిక వ్రాయుచున్నది.

న్యూస్ క్రానికిల్ పత్రిక

గాంధిగారి ప్రకటనముపై సంపాదకీయ వ్యాసము వ్రాయుచు, సదుద్దేశ్యములు గలవాడైనను భారత రాజకీయములలో అనర్థములు తెచ్చిపెట్టుచున్నాడని న్యూస్ క్రానికిల్ పత్రిక వ్రాయుచున్నది. తమ కొసంగబడిన అధికారములను గవర్నరులు వదలుకొన జాలరుగనుక నికముందు భారతదేశపరిపాలనము కత్తిమీద పరిపాలించుటయని గాంధిగారు వ్రాయుట విపరీతమని పత్రిక వ్రాయుచున్నది.

జమ్నాలాల్ బజాజ్‌గారి రాక

(ఆంధ్రపత్రికా విలేఖరి)

బెజవాడ, మార్చి 31:—

ఈరోజు సాయంత్రం గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్‌నందు శ్రీయుత జమ్నాలాల్ బజాజ్‌గారును, వారిపార్టీవారును ఆంధ్ర హిందీ ప్రచారక సమితి కార్యదర్శి పీసపాటి సుబ్బారావుగారితో బెజవాడ వచ్చిరి. బెజవాడ మునిసిపల్ చైర్‌మెన్ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠిగారు, పోతిని గణపతిరావు పాత్రుడుగారు, ఎర్నేని లక్ష్మీనారాయణ చౌదరిగారు, కాకుమాను లక్ష్మయ్యచౌదరిగారు, బజాజ్‌గారిని పూలమాలాలంకృతుల గావించిరి. కాకరపర్తి భావనారాయణగారు, పోతిని గణపతిరావు పాత్రుడుగారు, ఎర్నేని లక్ష్మీనారాయణచౌదరిగారు భోజనములు పళ్లు పాలు చపాతీలు మొదలుగా గల ఆహారపదార్థములను సప్లయి చేసిరి. జయజయ ధ్వానములు చెలరేగుచుం' రైలు వెళ్లిపోయెను.

అధ్యక్షుని నిర్ణయము

ఢిల్లీ, ఏప్రిలు 2:—

నేటిదినము భారతశాసనసభలో కాంగ్రెసు పక్షమునకుచేరిన ప్రతి సభ్యుడు ఒక చిన్న జాతీయపతాకమును చేతిలో ధరించి సభలో ప్రవేశించిరి. సర్ ప్రాంకునాయిసుగారు ఆక్షేపణ తెలుపగ సభ్యులు ఆ పతాకములను తమ సంటికి తగిలించుకొనవలయునని పల్కిరి. అధ్యక్షుని సూచన ననుసరించి సభ్యులు పతాకములను చొక్కాచేతులకు తగిలించుకొనిరి.

న్యూ ఢిల్లీ, ఏప్రిలు 1:—

ఇండియా లైన బర్మాసరిహద్దులను నిర్ణయించుటకై నియమింపబడిన విచారణసంఘమువారు నేటిదినము పాంగుపాంగ్ చేరిరి. ఈప్రాంత్యమున రెండుదేశముల సరిహద్దులు ఇంకను నిర్ణయముగా లేదు. వీరిచ్చట విచారణసలిపి త్వరలోనే పాన్‌లాంగు నగరమునకువెళ్లి అచ్చట తమ నివేదికను తయారుచేయుదురని తెలియున్నది. (అ. ప్రె)

కాంగ్రెసువారిని కొట్టిరన్న కోటనందూరు కేసు

ప్రో॥ సాక్ష్యములు

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, మార్చి 29:—

గత శాసనసభ ఎన్నికలలో పీపిల్సుపార్టీపక్షమున అభ్యర్థిగానుండిన పిఠాపురం మహారాజా వారి నిమిత్తము పనిచేసినట్టియు, కాంగ్రెసు అభ్యర్థి మల్లిపూడి పళ్లంరాజుగారి పక్షమున పనిచేసిన కాంగ్రెసు ప్రచారకులను కొట్టి హాని చేసి రనబడినట్టియు టి వెంకటసుబ్బరాజు మరి నలుగురిపై తేబడిన క్రిమినలు కేసు ఈనెల 26వ తేదీని తుని సెకండు క్లాసు మేజిస్ట్రేటు ఎదుట తిరుగ విచారణకు వచ్చెను.

2వ ప్రో. సాక్షి మల్ల వెన్నయ్యగారు (కోటనందూరు) విచారణ చేయబడెను. 4-2-37 తేదీని కోటనందూరు పంత స్థలములో తానున్నట్లును, ముగ్గురు ఉపన్యాసకుల ముఖము దగ్గరగా దప్పులు కొట్టినట్లును, వానిని బుల్లిబాబుగారు (తుని రాజాసోదరుడు) చేయించినట్లు వారు ప్రో॥ సా॥ 1కి సమాధాన మిచ్చుటను వింటి ననియు, కాంగ్రెసు ప్రచారకులు దూరదూరముగా నిలబడి ప్రబోధించుచు కరపత్రములు పంచిపెట్టి నారంభించుచుండగా ముద్దాయిలు అయిదుగురు వచ్చి కర్రలతో కొట్టినట్లును, ఎవరు ఎవరిని కొట్టిన విధమును, గాయములు పడిన రీతియు, సి. వెంకటసుబ్బారావుగారికి నెత్తిమీద గాయమై రక్తముకారుటయు, 1, 2 ముద్దాయిలను 3,4,5 ముద్దాయిలు కొట్టుమని ప్రోత్సహించినట్లును సాక్ష్యములో చెప్పబడెను.

క్రాసుపరీక్ష

లో సాక్షి చెప్పినదేమనగా— 1 వ ప్రో॥ సాక్షియు తదితర కాంగ్రెసు ప్రచారకులును పంతరోజుకు పూర్వదినమున కోటనందూరుకు వచ్చిరి. కొట్టడానికి పూర్వము 4-2-37 తేదీని వారిచేర్పను ఆశిగి తీసికొన్నాను. ఆరోజున మధ్యాహ్నము సుమారు 2 గంటలకు పంతస్థలమునకు వెళ్లినను 1 వ ప్రో॥ సాక్షియు యితర కాంగ్రెసువారును అచ్చటఉండిరి. 4 వ ప్రో॥ సా. తునిదివానుగారి కొమారుడు (కంభంపాటి సత్యనారాయణగారు) మొదటబభలో ఉపన్యసించెను. తరువాత ఎన్. శ్రీరామమూర్తి, అచ్యుతరామయ్య, పి. వి. సుబ్బారావు, బంగారాజుగార్లు ఉపన్యసించిరి. ప్రతివారును సుమారు 10 నిమిషములు మాట్లాడిరి. ప్రో॥ సా॥ 4 మాట్లాడుచుండగా 1, 2, 3, 4, 5 ముద్దాయిలు వచ్చిరి. 4 ప్రో॥ సాక్షికి మూడు నాలుగు గజముల దూరములో నేను ఒంటిని. 1, 2, 3, 4, 5, ముద్దాయిలు 1 వ ప్రో॥సా॥ యు యితర కాంగ్రెసువారును సభలో తిలకమూలకు వెళ్లినతరువాత 4, 5 నిమిషములకు వచ్చిరి. ముద్దాయి దివాన్ గారి కొడుకును (4 ప్రో. సా.) కొట్టుచుండగా తక్కిన 4 కాంగ్రెసు ప్రచారకులు ఆయనయొద్దకు వెళ్లలేదు. మొదటి ముద్దాయి దివానుకుమారుని నెత్తిమీదను ఒంటిమీదను కొట్టెను. ఆయన మూడు పోట్లు తిన్న తరువాత కూర్చుండిపోయెను. కూర్చున్నతరువాత 1-వ ముద్దాయి ఆయనను కొట్టినట్లు చూడలేదు. కొట్టుచుండగా, నేనున్నూ మరికొందఱును 4, 5 గజాల దూరము పరుగెత్తుకు పోయినాము. దివాన్ కొడుకును కొట్టినతరువాత ముద్దాయి యితర కాంగ్రెసువారి దగ్గరకు వెళ్లెను. ముద్దాయిలు అచ్యుతరామయ్యను కొట్టుచుండగా, దివానుగారి అబ్బాయి గాయముతో పడిపోయియుండెను. అచ్యుత రామయ్యకు నెత్తిమీదను ఒంటిమీదను రెండుమూడు పోట్లు కలిగెను. తరువాత పి. వి. సుబ్బారావును 1, 2 ముద్దాయిలు కొట్టినారు. శ్రీరామమూర్తి వచ్చేస్తాంటే, ఆయనను చివర కొట్టినారు. 5 వ ముద్దాయి నేలమీద పడిపోయిన దివానుకుమారుని లేవదీసి, అక్కడనుండి వెళ్లిపొమ్మని చెప్పెను. గాయపడిన తక్కినవారిని ఎవరును లేవదీయలేదు. తనమీద కొట్టుమని బంగారాజుగారు ముద్దాయిలతో అనెనుగాని వారు ఆయనను కొట్టలేదు.

3 వ ప్రో॥ సాక్షి

రామోజీ సన్యాసి (శాకరపల్లిగారు పరీక్షింపబడెగా రెండవ ప్రో సాక్షి చెప్పినట్లుగా కథ చెప్పెను.

క్రాసు పరీక్షలో మీటింగు 4-2-37 తేదిని మ॥ 3 గంటలకైనట్లు చెప్పెను. ఎంతమంది సభలో నుండిరో తాను చెప్పలేనెను. దివానుకుమారునికి 2 గజముల దూరములో కూర్చుంటి ననెను. ఆయన అరగంటసేపు మాట్లాడినట్లు చెప్పెను. ఆయనతప్ప మరెవరు మాట్లాడలేదనెను. ముద్దాయిలు నడస్తూనే పంత స్థలమునకు వచ్చినట్లు చెప్పెను. ఎవరెవరికి ఎన్ని దెబ్బలు తగిలెనో చెప్పలేనెను. సత్యనారాయణగారిని, పి. ముద్దాయిలు, అచ్యుతరామయ్య, సుబ్బారావు, శ్రీరామమూర్తిగార్లను 1, 2 ముద్దాయిలు కొట్టినట్లు చెప్పెను.

కంభంపాటి సత్యనారాయణగారు

ఎం. ఏ. (ప్రో. సా. 4) పిమ్మట సాక్ష్యమిచ్చెను. అందులో చెప్పబడినదేమనగా—నేను తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శిని. తూర్పు గోదావరి యూరలు నిరోధకపర్యటనను కాంగ్రెసు అభ్యర్థియగు పళ్ళంరాజుగారితోపాటు యీమాస్య జరిగినతరువాత ఎన్నికలలో పనిచేసాను. తునిలో శ్రీరామమూర్తి (ప్రో. సా. 1) అచ్యుత రామయ్య (ప్రో. సా. 5) సుబ్బారావు, బంగారాజుగార్లు వగయిరాలు నాతో కలిసి పనిచేసిరి. తుని రాజాగారి సోదరుడు బుల్లిబాబుగారు పీపిల్సుపార్టీ అభ్యర్థి పిఠాపురం మహారాజాపక్షమున పనిచేసెను. 1, 2, 3, 4, 5, ముద్దాయిలుగూడ ఆ సమయమున పనిచేసిరి.

ప్రో. సా. 1, 5 దున్నూ సుబ్బారావు బంగారాజుగార్లున్ను 4-2-37 తేదీని కాంగ్రెసు అభ్యర్థికి వోట్లు కావ్వాసింపనిమిత్తము కోటనందూరు వెళ్ళిరి. ఆరోజున అక్కడ పంత. అక్కడ బహిరంగసభ జరుపబడినది. నేను 5 లేక 10 నిమిషములు మాట్లాడినాను. నామాట వినబడకుండా చేయుటకు మగ్గురువచ్చి నాముఖమకు దగ్గరగా డప్పుకొట్టిరి. కంప్లెయింటు ఎందుకు డప్పులు కొట్టుతున్నారని అడిగెను. బుల్లిబాబుగారి ఆజ్ఞ అయినది గనుక అని వారన్నారు. ధ్వనిమూలముగా మీటింగు జరుపబడలేదు గాన, నలుగురయిదుగురము తలాకొకవైపు నకువెళ్లి కాంగ్రెసు కరపత్రములను ప్రజలకు పంచిపెట్టి నారంభించిరి. అంతలో 1 నుండి 5 ముద్దాయిలు ఆస్థలమునకు వచ్చిరి. నన్ను నెత్తిమీదను, ఒడలిమీదను, చేతులమీదను కొడాక్రర్రతో ముద్దాయి కొట్టెను. కొట్టుమని 2 నుండి 5 ముద్దాయిలు మొదటిముద్దాయిని హెచ్చరించిరి. నాతండ్రి తుని ఎస్టేటు దివాను. నాకు తగిలిన గాయములకు కాకినాడ జనరల్ హాస్పిటలునుండి మెడికల్ సర్టిఫికెట్టు పొందియున్నాను.

క్రాసుపరీక్షలో చెప్పిన దేమంటే—ఎన్నికలకు పూర్వము 25 రోజులనుండి తునిలో పనిచేయుచున్నాను. తోడి ప్రచారకులతో 4-2-37 తేది మధ్యాహ్నము సుమారు గం 3-30 లకు తునినుండి కోటనందూరుకు బయల్దేరినాము. మేము స్వస్థలమునకు వెళినతర్వాత, మీటింగులో తలాకవైపునకు వెళ్లినతర్వాత ముద్దాయిలు అచ్చటకు చేరిరి. ఏమార్గంగా వచ్చిరో తెలియదు. పంతరోజు పూర్వపుదినమున కూడ మేము కోటనందూరు వెళ్లినాము ఆసమయములో కె. లింగరాజుగారు కూడ మాతో వచ్చిరి. అప్పుడు బహిరంగసభ జరుపబడినది. డప్పులు కొట్టి ఎవరు అల్లరిచేయలేదు. 5 వ ముద్దాయి ఆరోజున చూడడానికి వచ్చెను. కాంగ్రెసు అభ్యర్థికి ప్రచారంచేయడానికి యింకా కోటనందూరుకు రావద్దని చెప్పెను. దాట్లవారి కుటుంబీకుల గొందఱును నేనెఱుకయును, వారు నాతో కలిసి ఎన్నికలలో పని చేయలేదు. నాకు తగిలిన గాయములను తుని స్టేషనరీ షాప్ మేజిస్ట్రేటునకు చూపించి మూలవాణిగా అప్పగించు చేయడాన్ని గురించి చెప్పినాను. లిఖితరూపకముగా కంప్లెయింటును యివ్వవలసినదని మేజిస్ట్రేటు అనెను. కాకినాడలోనున్న కాంగ్రెసు నాయకులతో ఆలోచించి చేయవచ్చునని నేను లిఖితమైన కంప్లెయింటును యివ్వలేదు తుని హాస్పిటలులో నా గాయములను చూపలేదు. ఆ మరుసటిదినమున కంప్లెయింటు పిటిషను దాఖలుచేద్దామని నేనున్నూ, తక్కినవారున్ను అనుకొన్నాము. ఈకేసులో యితర సాక్షుల పేర్లు నాకు తెలియవు. పీపిల్సుపార్టీపక్షము పిఠాపురం ఎస్టేటు దివాను పనిచేసినట్లు నాకు తెలియును. నాతో ఉండిన 4 గురు కాకవి. కృష్ణంరాజుగారు కూడ తునివద్ద నాతో పని చేసిరి. ముద్దాయి లైదుగురును ఒకేకాలమునందు కోటనందూరుసంతకు వచ్చిరి. అంతకు పూర్వము వారిని నేను చూడలేదు. వారు వచ్చునప్పటికి నాకు రెండు మూడు అడుగులదూరములో డప్పులవాళ్ళు ఉండిరి. 1 వ ముద్దాయి నన్ను కొట్టినవెంటనే డప్పులవారు చెదరిపోయిరి. నేనొక్కడనే బహిరంగసభలో మాట్లాడినాను. 4, 5 రోజు లైన పిదప కాకినాడనుండి తునికి తిరిగివచ్చినాను. ఆ తరువాతరోజున తక్కిన వర్కర్లు వచ్చినారు. కాంగ్రెసుపక్షమున మెడికల్ సర్టిఫికెట్లకు నేను సొమ్మిచ్చినాను. నాతండ్రికి నాకు గలగాయములను చూపలేదు. నేను తెలియబరచనులేదు.

ప్రో. సా. 5.

ఇరుకు అచ్యుతరామయ్యగారు సాక్ష్యము నిచ్చుచు 1, 2 ముద్దాయిలు తన నెత్తిమీదను, ఒంటిమీదను కొట్టినట్లును, 1 ముద్దాయి తోలు గలబేటుకాని కఱ్ఱతో కొట్టినట్లును, 2 ముద్దాయి మామూలుకఱ్ఱతో కొట్టినట్లును చెప్పెను.

క్రాసుపరీక్ష

తాను జనరల్ హాస్పిటలులో ఆరాత్రి పరుండలేదనియు, కాంగ్రెసు ఆఫీసులో పరుండెననియు, 1, 2, 3, 4 ముద్దాయిలు తుని వాస్తవ్యులగుటచేత తునినుండి కోటనందూరుకు వచ్చినారని తానుకొంటిననియు, తాను 300 కరపత్రములు పంచిపెట్టితిననియు, తరచుట్టున ఎందఱున్నదియుచెప్పలేదనియు, 4 ప్రో సాక్షిని కొట్టినప్పుడు తాను నల్లలేదనియు, ఎన్ని దెబ్బలు కొట్టినారో లెక్కపెట్టలేదనియు, కొట్టిన వెంటనే ఆయన పడిపోయెననియు, నేలమీదనుండి లేచినప్పుడు తానక్కడ ఉండలేదనియు, తరకు 4 చోట్ల దెబ్బలు తగిలెననియు, తనను కొట్టుతూంటే దగ్గర ఎవరును లేరనియు, 1, 2 ముద్దాయిలు తనను నేలమీద పడిన తర్వాతను పడకపూర్వమును కొట్టినదనియు సాక్షి చెప్పెను.

బారిస్టరు కె. శేషగిరిరావుగారు (కాకినాడ) ప్రోసిక్యూషను తరపునను, ముద్దాయిల తరపున బి. బాపిరాజుగారును వాదించిరి.

దంతచూర్ణము

డబ్బీ 1-కి అణాలు 4,

అమృతాంజనం లిమిటెడ్.

బాంబేబిల్డింగు మద్రాసు

కడపజిల్లా కాంగ్రెసు సమావేశము

(ఆంధ్రపత్రికావిలేఖరి)

జమ్మలమడుగు, మార్చి 26:—

కడప జిల్లా కాంగ్రెసు సంఘము నిన్నటిదినం జిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులగు శ్రీయుత పి. శ్రీనివాసమొదలియార్ గారి అధ్యక్షతక్రింద సమావేశమై ఈక్రింది తీర్మానములు గావింపబడినవి:—

(1) రాష్ట్రీయ ఎన్నికలలో జయమొందిన కాంగ్రెసు సభ్యులను శ్రీయుతులు వి. వసంతరావు, కె. కోటిరెడ్డి, యన్. రంగారెడ్డి, స్వర్గానాగయ్యగార్లను జిల్లా కాంగ్రెసు సంఘసభ్యులు అభినందించుచున్నారు.

(2) రాష్ట్రీయ ఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థులకు ఓట్లు నొసగిన ఓటర్లకును, కాంగ్రెసు అభ్యర్థుల జయమునకై పాటుబడిన వారికిని, న్యాయవాదులకును, విద్యార్థులకును, వాలంటరీయర్లకును జిల్లా కాంగ్రెసు సంఘమువారు కృతజ్ఞతాపూర్వకమగు వందనములర్పించుచున్నారు.

(3) జేజినాయకులలో ఒకరగు శ్రీయుత సుభాష్ చంద్రబోసుగారు ఏలాటి మరతులకు లోబడక నిర్బంధవిముక్తులైనందులకు జిల్లాకాంగ్రెసువారు ఎంతయు సంతోషమును వెలిబుచ్చుచూ వారికి త్వరలో ఆరోగ్యమును భగవంతుడు ప్రసాదింపవలయునని ప్రార్థించుచున్నారు.

(4) ఈజిల్లాలో కాంగ్రెసు ఉద్యమములో పనిచేసి, కారాగృహ శిక్ష ననుభవించి, కాంగ్రెసు సేవయందే జీవితమంతయు గడిపిన శ్రీ॥ శ్రీ॥ సాయం వరదదాసుగారి అకాలమరణమునకై జిల్లా కాంగ్రెసువారు విచారమును వెలిబుచ్చుచున్నారు.

(5) భారతప్రజలచే నిరాకరింపబడిన నూతన రాజ్యాంగచట్టము రాబోవు ఏప్రిలు 1 తేదినుండి అమలులోనికి రానున్నదికావ దేశనాయకుల ఆజ్ఞననుసరించి కడపజిల్లా ప్రజలెల్లరు ఏప్రిలు 1 తేది హరటాలు జయప్రదముగ జరుపవలయునని జిల్లా కాంగ్రెసు సంఘమువారు కోరుచున్నారు.

తూ॥ గో॥ హార్టికల్చురల్ సొసయిటీ

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, మార్చి 30:—

తూర్పుగోదావరిజిల్లా హార్టికల్చురల్ సొసయిటీలో అనుసంఘము నొకటి యీపట్టణమున స్థాపింపబడెను. ప్రస్తుతము రమారమి 20 సభ్యులుగలరు. నిన్న సాయంకాలము కాకినాడ మ్యూనిసిపల్ ఆఫీసులో సమావేశమైరి. కె. కల్యాణస్వామిగారి రిటైర్డు సబ్‌జడ్జి సభకధ్యక్షాధిపతిగా నుండెను. ఈ సంఘము యొక్క ఉద్దేశము— తోటలు, దొడ్లుగలవారికి అన్ని విధములైన మొక్కలను చక్కగా పెంచుటలో సహాయము చేయుట, సలహానిచ్చుట, పూలమొక్కలు, పువ్వులుపూయని మొక్కలు వైద్యోపయోగమగు మొక్కలు ప్రజలకు ఖరీదునకు అందజేయుట; జిల్లాలో తగు తోడ్పాటు నిచ్చి పూలతోటలు, ఫలవృక్షములు నానారకము లభివృద్ధి పొందేటందులకు సహకారముచేయుట.

ఉపసంఘమువారు తయారుచేసిన శైలాలు, నిబంధనలు చర్చింపబడి, ఆమోదింపబడెను. ఈ సంఘములో సభ్యులగుటకు సాలు 1 కి ఒక రూపాయి యివ్వవలెను. సంఘమునకు ఒక అధ్యక్షుడు ఒక కార్యదర్శియుండును. ఈ సంవత్సరమునకు జిల్లా కలెక్టరు కృష్ణారావుగారు అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి. కార్యదర్శిగా కాలేజీ వృక్షశాస్త్ర ఆచార్యుడు, చాకోగారు ఎన్నుకొనబడిరి. కార్యదర్శితో 9 గురుగల కార్యనిర్వాహకవర్గ ముండును. ఈదినము 8 గురు దానికి ఎన్నుకొనబడిరి. 1. లక్కరాజు సుబ్బారావుగారు, 2. ఎ. ఆర్. పొన్నుస్వామి అయ్యరు, కాలేజీ తర్కశాస్త్రాచార్యులు. 3. వెంకటరంగనాథాచారిగారు, కాలేజీలో ప్రొఫెసరు 4. హ్యూమిట్‌గారు, 5. మిస్ జ్ఞదర్స్, 6. వేదాంతం కమలాదేవిగారు, 7. కాంబెల్లుగారు, 9. మండపాక రంగయ్యనాయుడుగారు. ఈ కార్యనిర్వాహక వర్గము చేరతము సభలకు ఒక అగ్రాసనాధిపతిని నిర్ణయించుకొందురు.

ఈ సంఘములో జీవితంత సభ్యులగుటకు 25 ల చందా యివ్వవలెను. సంఘమువారి యిష్టము చొప్పున గౌరవ సభ్యులను చేర్చుకొందురు. అనుభవజ్ఞులైన వారియొక్క సహకారమునకై వారిని గౌరవసభ్యులుగా చేర్చుకొనవచ్చును.

వెనుగొల్లు

సన్మానసభ

(ఒకవిలేఖరి)

వెనుగొల్లు, మార్చి 29:—

విశాఖపట్టణం జిల్లా యలమంచిలి తాలూకా వెనుగొల్లు గ్రామమున చెన్నపురి శాసనసభలకు విశాఖమండలము నుండి యెన్నుకొనబడిన కాంగ్రెస్ సభ్యులను సన్మానించుటకు గాను మార్చి 28-వ తేదీ ఆదివారము పగలు 3 గంటలకు విశాఖపట్టణ న్యాయవాది సంఘ సభ్యులలో నొకరగు మ॥ రా॥ శ్రీ యన్. యస్. త్యాగరాయశాస్త్రిగారి అధ్యక్షతను గొప్పసభ జరిగినది.

కర్నూలు

వీడ్కోలు

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, మార్చి 30:—

కడచిన సాయంకాలము కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘసభ్యులు మునిసిపల్ హైస్కూలు ఆవరణములో పై సంఘ ఉపాధ్యక్షులగు ఆర్. కె. కుప్పస్వామి అయ్యర్, బి. ఏ, యల్. టి. గారికి వీడ్కోలువిందు జరుపుటకుగాను సమావేశమైరి.

టీపార్టీ జరిగినపిదప కోల్సన్ మెమోరియల్ హైస్కూలు ప్రిన్సిపాలుగారును, టీచర్సుగిల్డు అధ్యక్షులనునగు బి. యం. జాన్‌సన్ దొరగారి అధ్యక్షతక్రింద సభ సమావేశమాయెను. పలువురు కుప్పస్వామయ్యంగారిని ప్రశంసించుచు ఉపన్యసించిరి. గిల్డుస్థాపన, ప్రావిడెంటు ఫండు, మహానందిలో రాష్ట్రీయ ఉపాధ్యాయ సమావేశము, టవుటీచర్స్ అసోసియేషన్ మొదలగు సంస్థలలో కుప్పస్వామయ్యర్ గారు చేసిన కృషిని కొనియాడుచు ఒక తీర్మానమును గావించిరి. కుప్పస్వామిఅయ్యంగారు మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగానుండి 55 సంవత్సరములు వచ్చుటచే ఈ నెల 25 వ తేది తమ పదవినుండి విరమించిరి.

ఉపాధ్యక్షులు తమ్ము గౌరవించినందులకు కృతజ్ఞతను వెల్లడించిరి.

కార్యదర్శిగారు పశుపతి అయ్యరుగారు ఎల్లరకు వందనము లర్పించిరి.

మనవి

మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగ చాలాకాలము పనిచేసి 55 సం॥ వచ్చుటచే పనినుండి విరమించుచున్న ఆర్. కే. కుప్పస్వామి అయ్యర్ గారిచేర పై పాఠశాలలో విద్యార్థిక్షేత్ర మొకటి స్థాపింప, పైపాఠశాల ప్రాత విద్యార్థి సంఘము తీర్మానించెను. సదరు పాఠశాల సహాయోపాధ్యాయులకు ఐ చంద్రశేఖరశర్మగారు చందాలవసూలుచేయుదురు. దూరమునుండు వారు శర్మగారిపేర మనియార్డర్లు పంప ప్రార్థింపబడు అని అధ్యక్షులగు యన్. శంకరరెడ్డిగారును, కార్యదర్శులను ధరణిరామచంద్రరావుగారును, ఏ. సూర్యనారాయణరావుగారును విన్నవించుకొనుచున్నారు.

మరియొక వీడ్కోలువిందు

మునిసిపల్ ఉద్యోగులసంఘమువారు తమ సంఘాధ్యక్షులుగా నుండి మునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టరుపదవినుండి విరమించుచున్న ఆర్. కే. కుప్పస్వామయ్యగారికి వీడ్కోలు విందు గావించిరి. వానిని గౌరవించుటకై వెండిగిన్నెను చందాని ఒసంగిరి. కార్యదర్శిగారగు ఏ. సూర్యనారాయణరావుగారు అధ్యక్షుని ప్రశంసించుచు ఉపన్యసించిరి.

ఏజన్సీ మహాసభలు

హెచ్చరిక

పుసులూరి కోదండరామయ్యగారికి ఆరోగ్యం కలుగుచుండుట

మా తాతగారు శ్రీయుత పుసులూరి కోదండరామయ్యగారు 21-2-37వ తేదీని ఏజన్సీ మహాసభలు భద్రాచలంలో జరిపించుటకుగాను పోలవరం ఆశ్రమమునుండి బయలుదేరి భద్రాచలంతాలూకాలోని శ్రీరామగిరి, వడ్డిగూడెం, కూనవరము, నెల్లిపాక, భద్రాచలం, దుమ్ముగూడెంలో గల కాంగ్రెసు మిత్రులతోనూ, యితరులతోనూ మాట్లాడి నూగూరుతాలూకాలోని చర్ల 26-6-37 వ తేదీ సాయంత్రమున చేరిరి. అచ్చట శ్రీ చింతలచెఱువు వెంకటాద్రిగారితో కలిసి 2 వ తారీఖువరకూ సంచారము చేసిరి. 3 తారీఖున జ్వరము వచ్చినది. ఆజ్వరము 11 వ తారీఖునకు తగ్గినది. వారు అక్కడనుండి మరల 13 వ తారీఖునకున బయలుదేరి దుమ్ముగూడెం చేరి, 14, 15 వ తారీఖులు ఆ గ్రామములో ఆహ్వాన సభ్యులను చేరిపించి 16 వ తారీఖున భద్రాచలంమీదుగా అవసరమగు పనులమీద రాజమహేంద్రవరము 18 తారీఖునకు చేరిరి. 19 తారీఖున మరల రాజమహేంద్రవరములో జ్వరము వచ్చినది. అప్పటినుండియు నేటివరకు జ్వరముతో రాజమహేంద్రవరంలో నున్నారు. జ్వరము సంపూర్ణముగా తగ్గినది. ఈరోజున పథ్యముతీసుకొన్నారు. జ్వరములోనుండియు, సభకుకావలసినపనులన్నియు చేయుచునే యున్నారు. చింతలచెఱువు వెంకటాద్రిగారు, కట్టాగంగయ్యగారు, ఇంటి వెంకటరత్నంగారు మున్నగువారందరు చాలాకష్టపడి పనిచేయుచున్నారు. మా తాతగారికి జబ్బుగావుండుటచేత సభజరుగజాలదని చాలా అపోహలు పుట్టినవి. ఆ అపోహలకు తావులేదు. తప్పక సభజరుగగలదు గావున, ఏజన్సీమహాజనులందరూ, తమ ప్రతినిధులను, ప్రేక్షకులనూ, విరివిగా సభకుపంపింప గోరుచున్నాము. భద్రాచలం నూగూరుతాలూకా ప్రజలు విశేషముగా ఆహ్వానసంఘములో చేరియు, హెచ్చువిరాళము లిచ్చియు, సభ జయప్రదము కావించవలసినదని మా తాతగారు యిందుమూలకముగా ఏజన్సీ ప్రజలను కోరుచున్నానని వ్రాయ గోరినారు. కావున ఏజన్సీప్రజలందరూ తనుసహాయము చేయవలెను.

కే. వి. నరసింహారావు.

శ్రీ దుర్గా కళామందిరము, బెజవాడ.

సాయంత్రం గం॥ 6-30] ప్రతిరోజు రెండు ఆటలు. [రాత్రి గం॥ 9-30.

1937-వ సం॥ ఏప్రిల్ నెల 2-వ తేది శుక్రవారం మొదలు

పారమౌంటు ఫిల్ము వారి అద్భుత ఆంగ్ల టాకీ

నెరజాణతో నొకజాము

ONE HOUR WITH YOU

WITH

MAURICE CHEVALIER

రాబోవు అరవ టాకీ:—

5-4-37 సోమవారం మొదలు

మదరాసు ఓరియంటల్ ఫిల్ము వారి

"గరుడగర్వభంగం"

నెల్లూరుజిల్లా ఎడ్యుకేషనల్ కౌన్సిలు

రావుసాహెబు అబ్బాయినాయుడుగారిని అధ్యక్షునిగా ఎన్నుకొనుట

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మార్చి 30:—

నేడు (30-3-37) సాయంకాలము సి. వి. నరసింహారావుగారి అధ్యక్షతక్రింద నెల్లూరుజిల్లా ఎడ్యుకేషనల్ కౌన్సిలు అధ్యక్షుని ఎన్నికకుగాను సభ్యులు హాజరైరి. శ్రీయుత అబ్బాకాల అబ్బాయి నాయుడుగారిని అధ్యక్షునిగా, శ్రీయుత మహమ్మద్ సలామ్‌సాహెబ్బాయం. డబ్ల్యు. డి. యి ఒ. గారు ఉపసాధించిరి. శ్రీయుత పొనకా గోవిందరెడ్డిగారు బలపరిచిరి. ఏకగ్రీవముగా రావుసాహెబు అచ్చకాల అబ్బాయి నాయుడుగారు ఎన్నుకొనబడిరి.

నెల్లూరు దక్షిణజిల్లాబోర్డు ఉపాధ్యక్షుని ఎన్నిక వాయిదావేయబడుట

నెల్లూరు, మార్చి 30:—

నేడు (30-3-37) సాయంకాలము 5-30 గంటలకు దక్షిణ నెల్లూరుజిల్లాబోర్డు ఉపాధ్యక్షుని ఎన్నికకుగాను శ్రీయుత పెల్లేటి వేంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతక్రింద సభ్యులు సమావేశమైరి.

శ్రీయుత జూపల్లి వెంకట రమణరావుగారు ఉపాధ్యక్షుని ఎన్నిక వాయిదా వేయవలసిదిగా ఉపపాదించిరి. దీనిని శ్రీయుత పిచ్చిరెడ్డిగారు బలపరచిరి.

శ్రీయుత బద్దిపూడి వెంకట నారాయణరెడ్డిగారు, ఈ ఉపాధ్యక్షుని ఎన్నిక యిదివరలో వాయిదా వేయబడియున్నదనియు, ఈమోస్తరుగా కాలయాపనచేయుటపరికాదనియు, ఇప్పుడే ఉపాధ్యక్షుని ఎన్నికజయపరచవలసినదిగాను, ఎందువలన వాయిదా వేయవలయునో కారణములు తెలుపవలసినదిగా కోరిరి.

శ్రీ వేంకటరమణరావుగారు అడ్జర్నుమెంటుకు కారణములు చెప్పనవసరము లేదనియు చెప్పిరి.

అధ్యక్షుడు వోటు తీసికొనగా వాయిదా వేయవలయునని 13 (పదుమూడునురు) వాయిదా వేయకూడదని 12 (పదిరెండు)నుదయు వోటు చేసినందున ఉపాధ్యక్షుని ఎన్నిక వాయిదా వేయబడినది.

వేగేశ్వరపురం

(కొవ్వూరుతాలూకా)

గ్రంథాలయవార్షికోత్సవము

రైతుమహాసభ

వేగేశ్వరపురం, మార్చి 29—

మా గ్రామమున గల బడేటి గ్రంథాలయమునందు శ్రీ॥ శ్రీ॥ బడేటి వెంకట్రామయ్యనాయుడుగారి ఛాయాపటమును ది 27-3-37 న మాజిల్లా కలెక్టరగు యస్. వెంకటేశ్వరరావు ఐయస్. ఏ., ఐ. సి. యస్. దొరవారిచే బహిర్గత మొనర్చబడినది. గ్రంథాలయ వార్షికోత్సవమును వారి అధిపత్యమునే జరగినది. రైతుసంఘ మహాసభ కధ్యక్షులగు మ. రా. రా. శ్రీ గ్రంథి వెంకటరెడ్డినాయుడు బి. ఎ. బి. యల్. యల్. యల్. ఎ. నర్సాపురం జిల్లాకోర్టు అధ్యక్షులవారికి రైతులు సమర్పించిన పత్రము సమర్పించిరి. కలెక్టరుగారు ఛాయాపటమును తెలియచుకీ. శే. వెంకట్రామయ్యనాయుడుగారి జీవితచరిత్రను సుగుణసంపదను పొగడుచు పశ్చిమగోదావరిజిల్లాకు కలిగిన తీరని నష్టమును సభికులను కంటనీరుకారుచుటలువర్ణించిరి. శ్రీ జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు శ్రీ॥ శ్రీ॥ వెంకట్రామయ్యనాయుడుగారి జీవితచరిత్రమును పంచిపెట్టి పార్టీలతో సంబంధములేకుండా వీరదైతులకు కావలసిన అన్నిరకు సాయములను తమకు అవకాశము చిక్కినపుడెల్ల సమకూర్చెదమను చు వినతిపత్రమునకు జవాబిచ్చిరి. ఈ గ్రామ పశనాలయమువుట్టును గల భాగీర్థులును సంపాదించుటకును పార్కును నిర్మించుటకును గ్రామమునకు ఉత్తరభాగమున ముసుకు కాలువ త్రవ్వించుటకున్ను పంచాయతీబోర్డు ద్వారా గ్రామాభివృద్ధికి కావలసిన సదుపాయములు చేయుటకును వ్యవసాయకుల సౌఖ్యములు అభివృద్ధిచేయుటకు శ్రీ జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు శ్రీ కలెక్టరుగారి వాగ్దానములతోను ప్రోత్సాహవాక్యములతోను సభను జయప్రదముగానడిపిరి. హాస్పిటల్ నిర్మాణమునకు కూడా వాగ్దానము చేయబడెను. ఈ మహాసభను సమకూర్చిన పంచాయతీ బోర్డు ప్రసిడెంటుగారకు కైగాల సూర్యచంద్రరావుగారు మిక్కిలి అభినందింపబడిరి.

(ఒక విలేఖరి)